ఓం

శ్రీరమణాయనమః

# శ్రీ రమణగీతా.

## ప్రథమోధ్యాయః

### ఉపాసన ప్రాధాన్య నిరూపణం.

---

1. మహర్షిం రమణం నత్వా కార్తికేయం నరాకృతిం ।
మతం తస్య ప్రసన్నేన గ్రంథే నోపనిబధ్యతే ॥

### మొదటి అధ్యాయము.

మనుష్యాకృతిఁ దాల్చిన కుమారస్వామియగు రమణమహర్షిని నమస్కరించి, యతని మతంబును నిర్మలంబగు గ్రంథరూపంబుగ నొనర్చెదను.

2. ఈశపుత్రశకేరామ భూమినందధరామితే ।
ఏకోన త్రింశద్దివసే ద్వాదశే మాసి శీతలే ॥

1913 క్రీస్తుశకము డిసెంబరు నెల ఇరువదితొమ్మిదియవ తేదీని.

3. ఉపవిష్టేషు సర్వేషు శిష్యేషు నియతాత్మసు ।
భగవంత మృషిం సోహ మపృచ్ఛం నిర్ణయాప్తయే ॥

సకలురగు శిష్యులు చలించని చిత్తముకలవారై కూర్చొనియుండగ సిద్ధాంతమును దెలిసికొను నిమిత్తము భగవంతుఁడగు ఋషిని నేనడిగితిని.

### ప్రథమః ప్రశ్నః.

4. సత్యాసత్యవివేకేనముచ్యతే కేవలేన కిం ।
ఉతాహో బంధహానాయ విద్యతే సాధనాంతరం ॥

మొదటి ప్రశ్న.

ఇది సత్య మిది యసత్య మని పరామర్శించుటచేత నే ముక్తిని చెందు చున్నాడా? లేక బంధమునుండి తొలగుటకు, వేఱగు సాధనమున్న దా?

ద్వితీయః ప్రశ్నః.

5. కిమలం శాస్త్రచర్చైవ జిజ్ఞాసూనాంవిముక్తయే।
యథాగురూపదేశంకి ముపాసనమపేక్ష్యతే ॥

రెండవ ప్రశ్న.

ఆత్మను దెలియఁగోరువారికి ముక్తికొఱకు శాస్త్రచర్చయే చాలునా? గురూపదేశము ననుసరించి యేదైన నొక యుపాసన మపేక్షింపఁబడునా?

తృతీయః ప్రశ్నః.

6. స్థితప్రజ్ఞః స్థితప్రజ్ఞ మాత్మానం కింసమర్థయేత్।
విదిత్వా పరిపూర్ణత్వం జ్ఞానస్యోపరతేరుత॥

మూడవ ప్రశ్న.

సహజస్థితిగలవాఁడు పూర్ణత్వమును దెలిసికొనియో లేక ప్రాపంచకజ్ఞాన ముపరమించుటవలననో తనను సహజస్థితి కలవానినిగా నిశ్చయించుకొనగలడా?

చతుర్థః ప్రశ్నః.

7. జ్ఞానినం కేనలింగేన జ్ఞాతుం శక్ష్యంతి కోవిదాః।

నాలుగవ ప్రశ్న.

విద్వాంసు లేగుర్తుచేత (నొకనిని) జ్ఞానముకలవానినిగ గన్గొనెదరు?

పంచమః ప్రశ్నః.

జ్ఞానాయైవ సమాధిః కిం కామాయాప్యుత కల్పతే॥

అయిదవ ప్రశ్న.

యోగము జ్ఞానమాత్రసాధనమా? లేక కోరికకు గూడ సాధనమగునా?

షష్ఠః ప్రశ్నః

8. కామేనయోగ మభ్యస్య స్థితప్రజ్ఞో భవేద్యది।
సకామోఽ ముష్యసాఫల్య మధిగచ్ఛతివాసవా॥

ఆఱవ ప్రశ్న.

కోరికనిమిత్తమై యోగమభ్యసించి వృత్తిరోధమాహాత్మ్యముచే మధ్యకాలమునందు పూర్ణజ్ఞానసిద్ధి తటస్థించినయెడల నతనికి పిమ్మట మొదటికోరిక ఫలించునా?

9. ఏవం మమ గురుః ప్రశ్నా నాకర్ణ్య కరుణానిధిః।
అబ్రవీత్సంశయచ్ఛేదీ రమణో భగవానృషిః॥

దయాసముద్రుఁడును, సంశయములఁ బోగొట్టువాఁడును, భగవంతుడును, గురువునగు రమణమహర్షి యివ్విధముగ నేనడిగిన ప్రశ్నల విని బదులు చెప్పెను.

ప్రథమ ప్రశ్నస్యోత్తరం.

10. మోచయేత్సకలాన్బంధా నాత్మనిష్ఠైవ కేవలం।
సత్యాసత్య వివేకంతు ప్రాహుర్వైరాగ్యసాధనం॥

మొదటి ప్రశ్నకుత్తరము.

ఆత్మయందలి నిలకడ యొక్కటియె సకలబంధములఁ బోగొట్టును. సత్యమును అసత్యమును విమర్శించి వేఱుపఱచి తెలిసికొనుటను వైరాగ్యమునకు సాధనమని చెప్పుచున్నారు.

11. సదాతిష్ఠతి గంభీరో జ్ఞానీ కేవల మాత్మని।
నాసత్యం చింతయేద్విశ్వం నవాస్వస్య తదన్యతాం॥

జ్ఞాని యాత్మయందే గంభీరుడై యెల్లప్పుడు నిలకడఁ జెంది యుండును. ప్రపంచమును యసత్యమని తలచడు. ప్రపంచము తనకంటె వేఱని యుఁ దలచడు.

## ద్వితీయ ప్రశ్నస్యోత్తరం.

12. నసంసిద్ధి ర్విజిజ్ఞాసోః కేవలం శాస్త్రచర్చయా।
ఉపాసనం వినాసిద్ధి ర్నైవస్యాదితినిర్ణయః॥

రెండవప్రశ్న కుత్తరము.

ఆత్మ నెఱుఁగ దలచిన వానికి కేవలము శాస్త్రశోధనచేత సిద్ధిగలుగదు. ఉపాసన లేక సిద్ధి కలుగదని సిద్ధాంతము.

13. అభ్యాసకాలేసహజాం స్థితింప్రాహురుపాసనం।
సిద్ధిం స్థిరాం యదాగచ్ఛేత్ సైవజ్ఞానంతదోచ్యతే॥

అభ్యాసకాలమందలి సహజమగు నిలకడను యుపాసనయని చెప్పచున్నారు. ఆనిలకడ ఎప్పుడు స్థిరమగుసిద్ధిని పొందునో అప్పుడదియే జ్ఞానమని చెప్పబడుచున్నది.

14. విషయాన్ సంపరిత్యజ్య స్వస్వభావేనసంస్థితిః।
జ్ఞానజ్వాలాకృతిః ప్రోక్తా సహజాస్థితిరాత్మనః॥

ఆత్మకు విషయముల వదలి జ్ఞానజ్వాలాకారమైన స్వాభావికమగు నిలకడ సహజస్థితి యనబడుచున్నది.

## తృతీయ ప్రశ్నస్యోత్తరం.

15. నిర్వాసనేవమౌనేన స్థిరాయాం సహజస్థితౌ।
జ్ఞానీజ్ఞానినమాత్మానం నిస్సందేహస్సమర్థయేత్॥

మూడవప్రశ్న కుత్తరము.

వాసనారహితమగు [మునియొక్క భావమగు] మౌనముచేత సహ

జమగుస్థితి స్థిరముకాగా జ్ఞాని తనను సందేహములేక జ్ఞానిగా నిశ్చయించుకొనగలడు.

చతుర్థ ప్రశ్నస్యోత్తరం.

16. సర్వభూత సమత్వేన లింగేన జ్ఞాన మూహ్యతాం।

నాలుగవప్రశ్న కుత్తరము.

సర్వభూతములయందు పక్షపాతములేక మెలగుట యను గుర్తుచేత (నొకనికి) జ్ఞానమున్నదని యూహింపవలయును.

పంచమ ప్రశ్నస్యోత్తరం.

కామనారబ్ధ స్సమాధిస్తు కామం ఫలతి నిశ్చితం॥

అయిదవప్రశ్న కుత్తరము.

కోరికకై సమాధియోగ మభ్యసించిన వానికి నిశ్చయముగా కోరిక ఫలింపుచున్నది.

షష్ఠ ప్రశ్నస్యోత్తరం.

17. కామేన యోగమభ్యస్య స్థిత ప్రజ్ఞోభవేద్యది।
సకామోఽముష్య సాఫల్యం గచ్ఛన్నపినహర్షయేత్॥

ఆఱవప్రశ్న కుత్తరము.

కోరికఁబొంద యోగమభ్యసించి మధ్యయందు పూర్ణజ్ఞానియైన యెడల మొదటి కోరిక యతనికి ఫలించును, గాని దానిచే నతడు సంతసింపడు.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపని
బంధే ఉపాసనప్రాధాన్య నిరూపణం
నామ ప్రథమోఽధ్యాయః॥

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీత
యందు రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున ఉపాసన ప్రాధాన్య
నిరూపణమను మొదటి అధ్యాయము.

## ద్వితీయోఽధ్యాయః
## మార్గత్రయ కథనం.

1. ఈశపుత్ర శకేబాణ
భూమినందధరామితే।
చాతుర్మాస్యే జగౌసారం
సంగృహ్య భగవాన్ ఋషిః॥

## రెండవ అధ్యాయము.

1915 క్రీస్తుశకము చాతుర్మాస్యములో సారమును సంగ్రహించి భగవంతుఁడగు ఋషి యీక్రింది శ్లోకముచే గీర్తించెను.

2. "హృదయ కుహరమధ్యే కేవలం బ్రహ్మమాత్రం
హ్యహమహమితిసాక్షా దాత్మరూపేణభాతి।
హృదివిశ మనసాస్వం చిన్వతా మజ్జతావా
పవనచలన రోధా దాత్మనిష్ఠోభవత్వం॥"

హృదయమను గుహయొక్క మధ్యమున కేవలము బ్రహ్మమె "నేను నేను"అని ప్రత్యక్షముగ యాత్మరూపముగ ప్రకాశించుచున్నది. ఆత్మనుగుఱించి వెదకుచున్న లేక మునుగుచున్న మనస్సుచే హృదయమున బ్రవేశింపుము; లేక ప్రాణవృత్తి నిరోధమువలన నీవాత్మయందు నిలకడఁగలవాఁడవగుము.

3. శ్లోకం భగవతోవక్త్రాన్నిస్సృతం ర్షేరిమముద్గతం।
శ్రుత్యంతసారంయో వేదసంశయోనాస్య జాతుచిత్॥

భగవంతుఁడగు రమణఋషి ముఖమునుండి బయలువెడలిన వేదాంత సారభూతమగు నీశ్లోకము నెవఁడు తెలిసికొనునో యతని కెప్పుడును సంశయము గలుగదు.

4. అత్రశ్లోకే భగవతా పూర్వార్థే స్థానమీరితం।
శారీరకస్యదృశ్యేస్మిన్ శరీరేపాంచభౌతికే॥

దృశ్యమగునదియు పంచభూతములచే నేర్పడిన ఈ శరీరము నాశ్రయించిన యాత్మయొక్క స్థానమును భగవంతుఁడీ శ్లోకమున పూర్వార్థమందు (హృదయకుహరమధ్యమని) వచించెను.

5. తత్రైవలక్షణం చోక్తం ద్వైతమీశాచవారితం।
ఉక్తంచాప్యపరోక్షత్వం నానాలింగ నిబర్హణం॥

ఆ పూర్వార్థమునందే లక్షణమును వచించెను. జీవేశ్వర భేదమును బోగొట్టెను. అనేకచిహ్నములనుండి దొలగినదగు ప్రత్యక్షభావమును వచించెను.

6. ఉపదేశోద్వితీయార్థే శిష్యాభ్యాసకృతేకృతః।
త్రేధాభిన్నేనమార్గేణ తత్త్వైక్యం సమీయుషా॥

ద్వితీయార్థమందు మూడు విధములుగ భేదమును జెందినదియు, తత్వమువలన ఏకత్వము నొందిన మార్గముచే శిష్యుల కభ్యాసమగుటకై యుపదేశ మొనర్చెను.

7. ఉపాయోమార్గణాభిఖ్యః ప్రథమస్సం ప్రకీర్తితః।
ద్వితీయో మజ్జనాభిఖ్యః ప్రాణరోధ స్తృతీయకః॥

ఆత్మను వెదుకుటయు, యాత్మయందే మునుగుటయు, ప్రాణమును స్థిరపరచుటయు ఆత్మను కన్గొనుట కీమూడు యుపాయము లుపదేశింపఁబడెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుప
నిబంధే మార్గత్రయ కథనం నామ
ద్వితీయోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణ గీత
యందు రమణశిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున మార్గత్రయ కథనమను
రెండవ అధ్యాయము.

## తృతీయోऽధ్యాయః

### ముఖ్యకర్తవ్య నిరూపణం.

1. దైవరాతస్య సంవాద మాచార్య రమణస్యచ।
నిబధ్నీమస్తృతీయేస్మిన్ అధ్యాయే విదుషాంముదే॥

మూఁడవ అధ్యాయము.

దైవరాతునికిని యాచార్యుఁడగు రమణునికిని జరిగిన సంవాదమును ఈ మూఁడవ యధ్యాయమున విద్వాంసులు సంతసించుటకై చేర్చుచున్నారము.

దైవరాత ఉవాచ.

2. కింకర్తవ్యం మనుష్యస్య ప్రధానమిహసంసృతౌ।
ఏకంనిర్ధార్యభగవాన్ తన్మేవ్యాఖ్యాతు మర్హతి॥

దైవరాతుని వాక్యము.

మనుష్యునికీసంసారమున ముఖ్యముగ జేయఁదగిన కార్యమెద్దియో, ఓ భగవంతుఁడా! నాకు విస్తరించి చెప్పుము.

భగవానువాచ.

3. స్వస్యస్వరూపం విజ్ఞేయం ప్రధానం మహదిచ్ఛతా।
ప్రతిష్ఠా యత్ర సర్వేషాం ఫలానాముత కర్మణాం॥

భగవంతుని వాక్యము.

గొప్పతనము నిచ్ఛించువానిచే యెచ్చట సకలములైన ఫలములును కర్మలును గాపురముండునో యాతనదగు యాత్మరూపము ప్రధానవిజ్ఞేయము.

దైవరాత ఉవాచ.

4. స్వస్యస్వరూపవిజ్ఞానే సాధనం కిం సమాసతః।
సిద్ధ్యేత్కేన ప్రయత్నేన ప్రత్యగ్దృష్టిర్మహీయసీ॥

దైవరాతుని వాక్యము.

సంగ్రహముగా తన్నుతా దెలిసికొను సాధనమేది? ఏ ప్రయత్నముచే మిగుల గొప్పదగు ప్రత్యగ్దృష్టి (తన్నుదా చూచుట) లభించును.

భగవానువాచ.

5. విషయేభ్యః పరావృత్య వృత్తీస్సర్వాః ప్రయత్నతః।
విమర్శే కేవలం తిష్ఠేదచలే నిరుపాధికే॥

భగవంతుని వాక్యము.

ప్రయత్నముచే సర్వములగు వ్యాపారములను విషయములగు భోగములనుండి మరలించి (అనగ తొలగించి) చలించనిదియు విషయములేనిదియునగు కేవల విమర్శయందే నిలకడ జెంది యుండవలయును.

6. స్వస్యస్వరూపవిజ్ఞానే సాధనం తత్సమాసతః।
సిద్ధ్యేత్తేనైవ యత్నేన ప్రత్యగ్దృష్టిర్మహీయసీ॥

తనయొక్క యాత్మరూపమును దెలిసికొనుటకు మున్ను చెప్పఁబడినదియె సంగ్రహముగ సాధనము. ఆ ప్రయత్నముచేతనే మిగుల

గొప్పదగు ప్రత్యగ్దృష్టి సిద్ధింపుచున్నది. [అనగా, తన (ఆత్మ) బింబమును (ఆత్మయగు) తాను చూచుట కలుగుచున్నది.]

దైవరాత ఉవాచ.

7. యావత్సిద్ధిర్భవేన్నౄణాం యోగస్య మునికుంజర।
తావంతంనియమాః కాలం కిం యత్నముపకుర్వతే॥

దైవరాతుని వాక్యము.

ఓ మునిశ్రేష్ఠుడా! యెంతకాలములోఁగ మనుష్యులకు యోగసిద్ధి కలుగునో యంతకాలమువఱకు యా యోగ ప్రయత్నమునకు నియమము లుపకార మొనర్చుచున్నవా?

భగవానువాచ.

8. ప్రయత్నముపకుర్వంతి నియమాయుంజతాంసతాం।
సిద్ధానాంకృతకృత్యానాం గలంతినియమాస్స్వయం॥

భగవంతుని వాక్యము.

యోగమభ్యసింపుచున్న సత్పురుషులయొక్క యోగప్రయత్నమునకు నియమములు తోడ్పడుచున్నవి; పట్టుదలను సాధించిన సిద్ధులనుండి నియమములు తమంతటనె తొలఁగుచున్నవి.

దైవరాత ఉవాచ.

9. కేవలేనవిమర్శేన స్థిరేణ నిరుపాధినా।
యథాసిద్ధిస్తథామంత్రైః జప్తైస్సిద్ధిర్భవేన్నవా॥

దైవరాతుని వాక్యము.

ఉపాధిరహితమగు స్థిరమైన కేవల విమర్శచే సిద్ధి గలిగినటుల మంత్రజపములచే సిద్ధి కలుగునా? లేదా?

భగవానువాచ.

10. అచంచలేనమనసా మంత్రైర్జప్తైర్నిరంతరం।
సిద్ధిస్స్యాత్ శ్రద్ధధానానాం జప్తేన ప్రణవేనవా॥

భగవంతుని వాక్యము.

అచంచలమగు మనస్సుచే నెడతెగక జపించిన మంత్రముచేనైనను ప్రణవ జపముచేనైనను, శ్రద్ధగలవానికి సిద్ధి యొదవును.

11. వృత్తిర్జపేనమంత్రాణాం శుద్ధస్యప్రణవస్యవా।
విషయేభ్యఃపరావృత్తా స్వస్వరూపాత్మికాభవేత్॥

మంత్రముయొక్కగాని శుద్ధప్రణవముయొక్కగాని జపముచే విషయములనుంచి తొలగిన వ్యాపారము తనయొక్క యాత్మరూపముతో నైక్యముఁ జెందినదగును.

12. ఈశపుత్రశకేశైలభూమినందధరామితే।
సప్తమే సప్తమేసోయం సంవాదోఽభవదద్భుతః॥

1917 క్రీస్తుశకము జూలై నెల యేడవ తేదీని యీ అద్భుత సంవాదము జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుప
నిబంధే ముఖ్యకర్తవ్యనిరూపణంనామ
తృతీయోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ముఖ్యకర్తవ్య నిరూపణమను
మూడవ అధ్యాయము.

## చతుర్థోధ్యాయః.

### జ్ఞా న స్వ రూ ప క థ న ం.

---

ప్రథమః ప్రశ్నః.

1. అహంబ్రహ్మాస్మీతి వృత్తిః కింజ్ఞానం మునికుంజర ।
ఉతబ్రహ్మాహమితిధీః ధీరహం సర్వమిత్యుత ॥

### నాలుగవ అధ్యాయము.

మొదటి ప్రశ్న.

మునిశ్రేష్ఠుఁడా! "నేను బ్రహ్మమగుచున్నాను" అను వృత్తి జ్ఞానమా? లేక "బ్రహ్మము నేను" యను బుద్ధి జ్ఞానమా? "నేను సర్వము" అను బుద్ధియా?

2. అథవాసకలంచైతత్ బ్రహ్మేతిజ్ఞానముచ్యతే ।
అస్మాత్ వృత్తిచతుష్కాద్వా కిన్నుజ్ఞానం విలక్షణం ॥

మఱియు "ఈ సర్వప్రపంచమును బ్రహ్మ" మనునది జ్ఞానమా? ఈ నాలుగు వృత్తులకంటె విలక్షణమగునదియే జ్ఞానమా?

అస్యోత్తరం.

3. ఇమంమమగురుఃప్రశ్న మంతేవాసినఆదరాత్ ।
ఆకర్ణ్యరమణోవాక్య మువాచభగవాన్మునిః ॥

ఉత్తరము.

శిష్యుఁడగు నాయొక్క ఈ ప్రశ్న నాదరముచే విని భగవంతుఁడును గురువునగు రమణఋషి ప్రత్యుత్తరమును వచించెను.

4. వృత్తయోభావనా ఏవ సర్వాపతానసంశయః ।
స్వరూపావస్థితింశుద్ధాం జ్ఞానమాహుర్మనీషిణః ॥

ఈ సకలములగు వృత్తులు తలంపులేను. సంశయములేదు. విద్వాంసులు పరిశుద్ధమగు యాత్మరూపమునందలి నిలకడను జ్ఞానమని చెప్పుచున్నారు.

ద్వితీయః ప్రశ్నః.

5. గురోర్వచ స్తదాకర్ణ్య సంశయచ్ఛేదకారకం ।
అపృచ్ఛంపున రేవాహ మన్యంసంశయముద్గతం ॥

రెండవ ప్రశ్న.

సంశయమును బోగొట్టు గురువుయొక్క యామాటను విని తిరుగ వేఱగు సంశయమును గుఱించి యడిగితిని.

6. వృత్తివ్యాప్యంభ వేద్బ్రహ్మ నవానాథతపస్వినాం ।
ఇమంమేహృదిసంజాతం సంశయంఛేత్తుమ ర్హసి ॥

తపస్సులయొక్క పతియగు ఓ ఋషీ! వృత్తిచే బ్రహ్మ వ్యాపింపబడునా కాదా? నాయొక్క హృదయమునఁ గలిగిన ఈ సంశయమునుఁ బోగొట్ట నర్హుఁడగుచున్నావు.

అస్యోత్తరం.

7. తమిమంప్రశ్నమాకర్ణ్య మిత్రమంఘ్రిజుషాంఋషిః ।
అభిషిచ్యకటాక్షేణ మామిదంవాక్యమబ్రవీత్ ॥

ఉత్తరము.

ఈ ప్రశ్న విని తనయొక్క పాదసేవకులకు మిత్రమగు నన్ను క్రేగంట జూచి, ఋషి పలికెను.

8. స్వాత్మభూతంయదిబ్రహ్మ జ్ఞాతుంవృత్తిఃప్రవర్తతే ।
స్వాత్మాకారాతదాభూత్వా నపృథక్ ప్రతితిష్ఠతి ॥

వృత్తి తనయొక్క యాత్మయైన బ్రహ్మను తెలిసికొనుటకు

మెలగుచున్నట్టాయెనా యప్పుడు ఆ యాత్మతో నైక్యమునుఁ జెందినదై యాత్మకంటె వేఱుగ నుండదు.

9. అయంప్రాగుక్తఏవాబ్దే సప్తమేత్వేకవింశకే।
అభవన్నామితగ్రంథః సంవాదో రోమహర్షణః॥

ఈ చిన్నదగు మా గంభీర సంవాదము 1917 జూలై యిరువది యొకటియవ తేదీని జఱిగెను.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానస్వరూపకథనంనామ చతుర్థోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానస్వరూపకథనమను నాలుగవ అధ్యాయము.

## పంచమోధ్యాయః.

## హృదయవిద్యా.

---

1. ప్రాగుక్తేబ్దేష్టమేమాసి నవమేదివసేనిశి।
ఉపన్యసితవాన్ సమ్యగుద్దిశ్యహృదయంమునిః॥

### అయిదవ అధ్యాయము.

మున్ను చేర్కొనబడిన వత్సరమున ఎనిమిదవ నెలయందు తొమ్మిదవ దినమున రాత్రి ఋషి హృదయమును గుఱించి యుపన్యసించెను.

2. నిర్గచ్ఛంతియతస్సర్వా వృత్తయోదేహధారిణాం।
హృదయంతత్సమాఖ్యాతం భావనాకృతివర్ణనం॥

దేహధారులకు సకలములగు వ్యాపారము లెచ్చటనుంచి బయలు వెడలుచున్నవో అదియె హృదయమనబడును. ఆకారవర్ణనము కేవల భావన.

3. అహంవృత్తిస్సమస్తానాం వృత్తీనాంమూలముచ్యతే।
నిర్గచ్ఛతియతోఽహంధీః హృదయం తత్సమాసతః॥

సకలవృత్తులకు "నేను" అను వృత్తి మూలమని చెప్పబడుచున్నది. "నేను" అను బుద్ధి ఎచ్చటనుండి బయలు వెడలుచున్నదో యదియె హృదయము.

4. హృదయస్యయదిస్థానం భవేచ్చక్రమనాహతం।
మూలాధారంసమారభ్య యోగస్యోపక్రమఃకుతః॥

హృదయమునకనాహతచక్రమే స్థానమైనయెడల మూలాధారమునుండి యోగారంభ మెట్లు సిద్ధించును?

5. అన్యదేవ తతోరక్తపిండాద్ధృదయముచ్యతే।
అయంహృదితివృత్త్యాత దాత్మనోరూపమీరితం॥

ఆ రక్తపిండముకంటె హృదయము వేఱగునదియే. హృత్ + అయం=హృదయం అను పదవిభాగముచే ఆత్మరూపము హృదయమని చెప్పబడుచున్నది.

6. తస్యదక్షిణతోధామ హృత్పీఠేనైవవామతః।
తస్మాత్ప్రవహతిజ్యోతిః సహస్రారంసుషుమ్నయా॥

హృత్ఫలకమునందు హృదయము కుడివైపుననున్నది. ఎడమవైపున కాదు. ఆ హృదయస్థానమునుండి సుషుమ్నా నాడియొక్క మార్గముగ జ్యోతిస్సు (వెలుతురు) సహస్రారమునకు ప్రవహించుచున్నది.

7. సర్వందేహంసహస్రారా త్తదా లోకానుభూతయః।
తాఃప్రపశ్యన్విభేదేన సంసారీమనుజోభవేత్॥

ఆ జ్యోతిస్సు సహస్రారమునుంచి దేహమునందంతయు (నాడుల ద్వారా) ప్రసరింపుచున్నది. [అనగా యాజ్యోతి దశేంద్రియములద్వారా వెలి ప్రవాహము గలదగుచున్నది]. అప్పుడు లోకానుభవములు కలుగుచున్నవి. మనుష్యుఁడా లోకానుభవములను యాత్మప్రకాశముకంటె వేఱని తలచెనా సంసారమునం జిక్కుకొనును.

8. ఆత్మస్థస్యసహస్రారం శుద్ధంజ్యోతిర్మయంభవేత్ ।
తత్రజీవేన్నసంకల్పో యదిసాన్నిధ్యతఃపతేత్ ॥

ఆత్మయందు నిలకడఁ జెందినవానియొక్క సహస్రారము శుద్ధమై జ్యోతిస్వరూపమగును. సాన్నిధ్యబలమువల్ల దానియందుపడిన సంకల్పము జీవించదు.

9. విజ్ఞాయమాన విషయం సన్నికర్షేణయద్యపి ।
నభవేద్యోగభంగాయ భేదస్యాగ్రహణేమనః ॥

మనస్సు సాన్నిధ్యముచే లోక విషయంబులఁ దెలిసికొనుచున్నను భేదమును గ్రహింపనప్పుడు యోగమునకు భంగము కలుగదు.

10. గృహ్ణాతోపిస్థిరైకాధీ స్సహజాస్థితిరుచ్యతే ।
నిర్వికల్పస్సమాధిస్తు విషయాసన్నిధౌభవేత్ ॥

విషయములను గ్రహించునపుడుకూడ స్థిరంబైన ఏకాకారబుద్ధి సహజస్థితి యని చెప్పబడుచున్నది. విషయములను గ్రహింపనపుడు నిర్వికల్ప సమాధి గలుగును.

11. అండంవపుషినిశ్శేషం నిశ్శేషంహృదయేవపుః ।
తస్మాదండస్యసర్వస్య హృదయంరూపసంగ్రహః ॥

శరీరమున మిగతలేనిదిగ యండముండును. హృదయమున శరీరము మిగతలేక యుండును. అందువలన సర్వమగు యండముయొక్క రూపసంగ్రహము హృదయము.

12. భువనంమనసోనాన్య దన్యన్నహృదయాన్మనః ।
అశేషాహృదయేతస్మాత్కథాపరిసమాప్యతే ॥

భువనం మనస్సుకంటె వేఱైనది గాదు. మనస్సు హృదయమున కంటె వేఱగునదిగాదు. అందువలన హృదయమున సర్వప్రపంచకథయు ముగింపఁబడుచున్నది.

13. కీర్త్యతేహృదయంపిండే యథాండేభానుమండలం ।
మనస్సహస్రారగతం బింబంచాంద్రమసంయథా ॥

బ్రహ్మాండమున సూర్యమండలమువలె, పిండాండమున హృదయమున్నది. అండమున చంద్రబింబమువలె పిండమున సహస్రారగతంబగు మనంబున్నది.

14. యథాదదాతితపనః తేజఃకైరవబంధవే ।
ఇదంవితరతిజ్యోతిః హృదయంమనసేతథా ॥

తేజస్సును చంద్రునికి సూర్యుఁడిచ్చినటుల, హృదయము మనస్సునకు వెలుతురు నిచ్చుచున్నది.

15. హృద్యసన్నిహితో మర్త్యః మనః కేవలమీక్షతే ।
అసన్నికర్షేసూర్యస్య రాత్రౌ చంద్రే యథామహః ॥

సూర్యునియొక్క పరోక్షమున రాత్రికాలమున చంద్రునియందలి తేజస్సునువలె, హృదయముయొక్క పరోక్షమున మనుజుఁడు మనస్సును మాత్రము చూచుచున్నాఁడు.

16. అపశ్యన్ తేజసోమూలం స్వరూపంసత్యమాత్మనః ।
మనసాచపృథక్పశ్యన్ భావాన్ నశ్యతిపామరః ॥

తేజస్సునకు మూలమును సత్యమునగు యాత్మయొక్క స్వరూపమును కన్గొననివాఁడై భావములను వేఱుగా మనస్సుచే చూచుచూ పామరుఁడు నశించుచున్నాఁడు.

17. హృదిసన్నిహితోఽజ్ఞానీ లీనంహృదయతేజసి ।
ఈక్షతేమానసంతేజః దివాభానావివైందవం ॥

జ్ఞానియగువాఁడు హృదయసన్నిధానమున మెలగుచున్నవాఁడై హృదయ తేజస్సునందిమిడియున్న మానసంబగు తేజంబును పగలు సూర్యునియందిమిడియున్న చంద్రుని తేజమునువలె కన్గొనుచున్నాఁడు.

18. ప్రజ్ఞానస్యప్రవేత్తారః వాచ్యమర్థం మనోవిదుః ।
అర్థంతులక్ష్యంహృదయం హృదయాన్నాపరఃపరః ॥

విద్వాంసులు మనస్సును జ్ఞానమునకు వాచ్యార్థమని వచింపుచున్నారు. హృదయమును లక్ష్యార్థమని చెప్పుచున్నారు. హృదయముకంటె ఈశ్వరుఁడు వేఱుకాఁడు.

19. దృగ్దృశ్యభేదధీరేషా మనసిప్రతితిష్ఠతి ।
హృదయేవర్తమానానాం దృగ్దృశ్యైకతాంవ్రజేత్ ॥

చూచునది చూడదగినదను భేదబుద్ధి మనస్సునందున్నది. హృదయమున (ఆత్మయందు) మెలగుచున్నవారికి దృగ్దృశ్యములందు ఐక్యముఁగలుగును.

20. మూర్ఛానిద్రాతిసంతోష శోకావేశభయాదిభిః ।
నిమిత్తైరాహతావృత్తిః స్వస్థానంహృదయంవ్రజేత్ ॥

మూర్ఛ నిద్ర గొప్పసంతోషము దుఃఖము ఆవేశము భయము మున్నగు నిమిత్తములచే గొట్టబడినదగు వృత్తి తన తావగు హృదయమునఁ జేరును.

21. తదానజ్ఞాయతేప్రాప్తిః హృదయస్యశరీరిణా ।
విజ్ఞాయతేసమాధౌతు నామభేదోనిమిత్తతః ॥

ఆ సమయమున శరీరులకు హృదయముయొక్క సంబంధముఁ దెలి

యదు; సమాధియందైననో ఈ సంబంధము దెలియుచున్నది. నామభేదము నిమిత్తభేదముచే గలిగినది.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతే వాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
హృదయవిద్యానామ పంచమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున హృదయవిద్యయను అయిదవ అధ్యాయము.

## షష్ఠోధ్యాయః.

## మ నో ని గ్ర హో పా య ః .

1. నిరూప్యహృదయస్యైవం తత్వంతత్వవిదాంవరః।
మనసోనిగ్రహోపాయ మవదద్రమణోమునిః॥

### ఆఱవ అధ్యాయము.

హృదయముయొక్క తత్వము నిట్లు నిరూపించి తత్వవేత్తలలో శ్రేష్ఠుడగు రమణఋషి మనస్సును నిగ్రహించు యుపాయమును వచించెను.

2. నిత్యవృత్తి మతాంన్రూణాం విషయాసక్తచేతసాం।
వాసనానాం బలీయస్త్వా న్మనోదుర్నిగ్రహంభవేత్॥

విషయములందాసక్తమగు చిత్తముగలవారును ఎడతెగని వ్యాపారముఁ గలవారునౌ మనుజులయొక్క మనస్సు దుర్వాసనలచే బలిష్ఠమగుట వలన లోబఱచుకొనుట కలవిగానిదిగ యుండును.

3. చపలంతన్నిగృహ్ణీయాత్ ప్రాణరోధేనమానవః ।
పాశబద్ధోయథాజంతు స్తథాచేతోనచేష్టతే ॥

చలంబగు ప్రాణవాయువు నడ్డగించి చంచలంబగు ఆ మానసంబును లోబఱచుకొనవలయును. అప్పుడు త్రాటిచేగట్టిన పశువువలె మనస్సు చలింపదు.

4. ప్రాణరోధేనవృత్తీనాం నిరోధస్సాధితోభవేత్ ।
వృత్తిరోధేనవృత్తీనాం జన్మస్థానే స్థితోభవేత్ ॥

చలంబగు ప్రాణమును యడ్డగించుటచే వృత్తుల నడ్డగింపవచ్చును. వృత్తుల నడ్డగించుటచే యీ వృత్తులు బుట్టిన తావగు హృదయమున నిలకడ జెందినవాడగును.

5. ప్రాణరోధశ్చమనసా ప్రాణస్యప్రత్యవేక్షణం ।
కుంభకంసిద్ధ్యతి హ్యేవం సతతప్రత్యవేక్షణాత్ ॥

మనస్సుచే ప్రాణరూపమగు వాయువు నెదురుచూచుటయే ప్రాణరోధము. ఇటుల యెడతెగక ప్రాణవాయువును నెదురుచూచుటచే కుంభకముఁ గలుగుచున్నది.

6. యేషాంనైతేనవిధినా శక్తిఃకుంభకసాధనే ।
హఠయోగవిధానేన తేషాంకుంభకమిష్యతే ॥

ఎవ్వరికివ్విధముగ కుంభకము సాధించుటకు శక్తిచాలదో వారికి హఠయోగము ననుసరించినయెడల కుంభకమేర్పడును.

7. ఏకదారేచకంకుర్యాత్ కుర్యాత్పూరకమేకదా ।
కుంభకంతుచతుర్వారం నాడీశుద్ధిర్భవేత్తతః ॥

గాలిని ఒకతూరిపూరించి (నిండించి) యొకతూరి రేచించి (విడిచి) నాలుగుతూరులు కుంభించ (చేర్చ) వలయును. ఇందుచే నాడీశుద్ధిగలుగును.

8. ప్రాణోనాడీషుశుద్ధాసు నిరుద్ధఃక్రమశోభవేత్।
ప్రాణస్యసర్వథారోధ శ్శుద్ధంకుంభకముచ్యతే॥

నాడులు శుద్ధములాయెనా క్రమముగ ప్రాణవాయువు నడ్డగింప వచ్చును. అన్నివిధముల ప్రాణవాయువు నడ్డగించుట శుద్ధమగు కుంభక మని చెప్పుచున్నారు.

9. త్యాగం దేహాత్మభావస్య రేచకంజ్ఞానినఃపరే।
పూరకంమార్గణంస్వస్య కుంభకంసహజస్థితిం॥

కొందరు జ్ఞానులు దేహమే యాత్మయను భావమును వదలుటను రేచకమనియు, తన్ను దావెదకికొనుటను పూరకమనియు, తనయొక్క సహజమగు నిలకడను కుంభకమనియు వచింపుచున్నారు.

10. జపేనవాథమంత్రాణాం మనసోనిగ్రహోభవేత్।
మానసేనతదామంత్రః ప్రాణేనైకతాంవ్రజేత్॥

ప్రణవజపము నామజపము మంత్రజపములచే మనస్సుయొక్క నిలకడ గలుగును. అప్పుడు మనస్సులో మంత్రప్రాణములైక్యముఁ జెందును.

11. మంత్రాక్షరాణాంప్రాణేన సాయుజ్యంధ్యానముచ్యతే।
సహజస్థితయేధ్యానం దృఢభూమిప్రకల్పతే॥

ప్రాణముతో మంత్రాక్షరములు ఐక్యముఁ జెందుటయే ధ్యానము. దృఢధ్యానమే సహజస్థితిని గలుగజేయును.

12. సహవాసేనమహతాం సతామారూఢచేతసాం।
క్రియమాణేనవానిత్యం స్థానేలీనంమనోభవేత్॥

ఆత్మచే నారోహింపఁబడిన చిత్తముఁ గలవారును సత్పురుషులునైన మహాత్ములతో సహవాసమొనర్చుచున్నయెడల మనస్సు ఆత్మయొక్క నిలకడ యందైక్యముఁ జెందినవాఁడగును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
మనోనిగ్రహోపాయోనామ షష్ఠోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన గ్రంథమున మనోనిగ్రహోపాయమను ఆఱవ అధ్యాయము.

## సప్తమోధ్యాయః.

### ఆత్మవిచారాధికారి తదంగనిరూపణం.

1. భారద్వాజస్యవై కార్ష్ణే రాచార్యరమణస్యచ।
అధ్యాయేకథ్యతే శ్రేష్ఠ స్సంవాదఇహసప్తమే॥

ఏడవ అధ్యాయము.

భరద్వాజగోత్రోద్భవుఁడగు కార్ష్ణి యొక్కయు యాచార్యుఁడగు రమణుని యొక్కయు సంవాదమీసప్తమాధ్యాయమునఁ జెప్పుచున్నాము.

కార్ష్ణి రువాచ.

2. రూపమాత్మవిచారస్య కిన్నుకింవాప్రయోజనం।
లభ్యాదాత్మవిచారేణ ఫలంభూయోన్యతోస్తివా॥

కార్ష్ణి వాక్యము.

ఆత్మవిచారముయొక్క రూపమేలాటిది? దీని ప్రయోజనమేమి? ఆత్మవిచారముచేఁ గలుగు ఫలముకంటె నధిక ఫలము మఱియొకదానిచేఁ గలుగుచున్నదా?

భగవానువాచ.

3. సర్వాసామపివృత్తీనాం సమష్టిర్యాసమీరితా।
అహంవృత్తేరముష్యాస్తు జన్మస్థానంవిమృశ్యతాం॥

భగవంతుని వాక్యము

దేనిని సకలములగు వృత్తులయొక్క చేరిక యని చెప్పుచున్నారో అట్టి ఈ "నేను" అను వృత్తియొక్క పుట్టినతావును విమర్శింపవలయును.

4. ఏషఆత్మవిచారస్స్యాత్ నశాస్త్రపరిశీలనం।
అహంకారోవిలీనస్స్యాత్ మూలస్థానగవేషణే॥

ఇటుల విచారించుటయే ఆత్మవిచారము. శాస్త్రపరిశీలనమాత్ర మాత్మవిచారముకాదు. వృత్తియొక్క జన్మస్థానము వెదకి కన్గొనిన యహంకారమడగును.

5. ఆత్మాభాసస్త్వహంకార స్సయదాసంప్రలీయతే।
ఆత్మాసత్యోఽభితఃపూర్ణః కేవలఃపరిశిష్యతే॥

ఆత్మాభాసమగు యహంకారము యెప్పుడు యాత్మయందడగునో యప్పుడు సత్యస్వరూపమగు యాత్మయొక్కటియె అంతట నిండినదై మిగులును.

6. సర్వక్లేశనివృత్తిస్స్యాత్ ఫలమాత్మవిచారతః।
ఫలానామవధిస్సోఽయ మస్తినేతోఽధికంఫలం॥

ఆత్మ విచారముచేనగు ప్రయోజనము సర్వకష్టములు తనకంటకుండుటయే. ఇంతకంటె నతిశయించిన ఫలము లేదు.

7. అద్భుతాస్సిద్ధయస్సాధ్యాః ఉపాయాంతరతశ్చయాః।
తాఃప్రాప్తోఽపిభవత్యంతే విచారేణైవనిర్వృతః॥

ఇతరోపాయములచే సాధింపతగిన సిద్ధులన్నియుఁ బొందియు యాత్మవిచారము చేతనే కడపట ముక్తిని చెందుచున్నాడు.

కార్ష్ణిరువాచ.

8. ఏతస్యాత్మవిచారస్య ప్రాహుఃకమధికారిణం।
అధికారస్యసంపత్తిః కింజ్ఞాతుంశక్యతేస్వయం॥

కార్ష్ణి యొక్క వాక్యము.

ఈ యాత్మవిచారమున కెవనిని యధికారియని చెప్పుచున్నారు? తానుగ అధికారసంపదను దెలిసికొనుట సాధ్యమగునా?

భగవానువాచ.

9. ఉపాసనాదిభిశ్శుద్ధం ప్రాగ్జన్మసుకృతేనవా।
దృష్టదోషంమనోయస్య శరీరేవిషయేషుచ॥

భగవంతుని వాక్యము.

ఉపాసన మున్నగువానిచేనైన లేక పూర్వజన్మ సుకృతముచేనైనను బరిశుద్ధమగు యెవనియొక్క మనస్సు శరీరమందలి ఇంద్రియ విషయములందలి దోషములఁ గన్గొనుచున్నదో,

10. మనసాచరతోయస్య విషయేష్వరుచిర్భృశం।
దేహేచానిత్యతాబుద్ధి స్తంప్రాహురధికారిణం॥

మనస్సుచే చరింపుచున్న యెవనికి మిగుల విషయములయందభిలాషలేమియు, దేహమునందశాశ్వతబుద్ధియుఁ గలుగుచున్నదో వానినధికారిగఁ జెప్పుచున్నారు.

11. దేహేనశ్వరతాబుద్ధేర్వైరాగ్యాద్విషయేషుచ।
ఏతాభ్యామేవలింగాభ్యాం జ్ఞేయాస్వస్యాధికారితా॥

దేహమస్థిరమను బుద్ధిచే, విషయములయందలి వైరాగ్యముచే, ఈ రెండుగుర్తులచేతను యాత్మవిచారమునకు "అర్హుడనైతి"నని తెలిసికొనవలయును.

కార్ష్ణిరువాచ.

12. స్నానంసంధ్యాజపోహోమః స్వాధ్యాయో దేవపూజనం।
సంకీర్తనంతీర్థయాత్రా యజ్ఞోదానంవ్రతానిచ॥

కార్ష్ణియొక్క వాక్యము.

స్నానము, సంధ్య, జపము, హోమము, వేదాధ్యయనము, దేవతలను బూజించుటయు, నామకీర్తనము, యజ్ఞము, తీర్థయాత్రయు, దానము, వ్రతములు,

13. విచారేసాధికారస్య వైరాగ్యాచ్చవివేకతః।
కింవాప్రయోజనాయస్యు రుతకాలవిఘాతయే॥

పైజెప్పినవి వైరాగ్యముచే వివేకముచేతను యాత్మవిచారమున యధికారియగు వానికి ప్రయోజనములగునా లేక గాలమును గడుపునవియగునా?

భగవానువాచ.

14. ఆరంభిణాంక్షీయమాణ రాగాణామధికారిణాం।
కర్మాణ్యేతానిసర్వాణి భూయస్యైచిత్తశుద్ధయే॥

భగవంతుని వాక్యము.

ఆత్మవిచారమున కారంభించిన వారలై వైరాగ్యముగలవారికి కర్మలన్నియు అధికమైన చిత్తశుద్ధి గలుగఁజేయును.

15. యత్కర్మసుకృతంప్రోక్తం మనోవాక్కాయసంభవం।
తత్తుకర్మాంతరంహంతి మనోవాక్కాయసంభవం॥

మనోవాక్కాయములచే గలిగిన సుకృతము మనస్సు వాక్కు శరీరములచే నొనర్పబడు దుష్కృతమును యడ్డగింపుచున్నది.

16. అత్యంతశుద్ధమనసాం పక్వానామధికారిణాం।
ఇదంలోకోపకారాయ కర్మజాలంభవిష్యతి॥

మిగుల పరిశుద్ధ మానసము గలవారై పరిపాకముఁ జెందినవారై యాత్మవిచారమున కధికారులగు వారొనర్చిన ఈ కర్మలయొక్క సమూహము లోకోపకారమున కుపయోగపడును.

17. పరేషాముపదేశాయ క్షేమాయచమనీషిణః।
పక్వాశ్చకర్మకుర్వంతి భయాన్నాదేశశాస్త్రతః॥

వేత్తలు యితరుల కుపదేశించుటకొఱకును, వారి మేలునకును పరిపాకము జెందినవారై కర్మలొనర్చుచున్నారు, గాని విధి శాస్త్రభయముచే యాచరించువారు గారు.

18. విచారప్రతికూలాని నపుణ్యానినరర్షభ।
క్రియమాణాన్యసంగేన భేదబుద్ధ్యుపమర్దినా॥

భేదబుద్ధిలేని సంగరహితునిచే జేయబడు కర్మలు ఆత్మవిచార ప్రతికూలనులు కావు.

19. నచాకృతానిపాపాయ పక్వస్యాత్మవిమర్శినః।
స్వవిమర్శోమహత్పుణ్యం పావనానాంహిపావనం॥

కర్మల నాచరించకపోయినను పరిపాకముజెందినవారికి పాపము గలుగదు. ఆత్మవిమర్శయె గొప్పపుణ్యము. అదియె పావన కార్యములలో నెల్ల మిగుల పావనమైనది.

20. దృశ్యతేద్వివిధానిష్ఠా పక్వానామధికారిణాం॥
త్యాగఏకాంతయోగాయ పరార్థంచక్రియాదరః॥

పరిపాకముఁజెందిన యధికారులయొక్క నిలకడ రెండు విధములుగ యగుపడుచున్నది. కర్మను విడుచుట ఏకాంత యోగమునకును, కర్మయందలి యాదరము ఇతరుల నిమిత్తమునకును యని తెలిసికొనవలయును.

కార్ష్ణిరువాచ.

21. నిర్వాణాయా స్తిచేదన్యో మార్గఆత్మవిచారతః।
ఏకోవావివిధ స్తంమే భగవాన్వక్తుమర్హతి॥

కార్ష్ణియొక్క వాక్యము.

ఆత్మవిచారముకాక మోక్షమునుఁ జెందుటకు మఱియేదయిన మార్గమున్నదా? అది యొకటియా? అనేకవిధములా? చెప్పవలయును.

భగవానువాచ.

22. ఏకఃప్రాప్తుంప్రయతతే పరఃప్రాప్తార మృచ్ఛతి।
చిరాయప్రథమోగచ్ఛన్ప్రాప్నోత్యాత్మానమంతతః॥

భగవంతుని వాక్యము.

ఒకడాత్మనుబొందుటకు ప్రయత్నించుచున్నాడు. మఱియొకడు పొందువాడెవడని కనిపెట్టుచున్నాడు. మొదటివాడు చాలాకాలముపోయిపోయి కడపట యాత్మనే జెందుచున్నాడు.

23. ఏకస్యధ్యానతశ్చిత్త మేకాకృతిభవిష్యతి।
ఏకాకృతిత్వంచిత్తస్య స్వరూపేస్థితయేభవేత్॥

ఒక వస్తువుయొక్క ధ్యానమువలన చిత్తమేకాకారము గలదగును. చిత్తమేకాకారము గలదైనయెడల యాత్మరూపమున నిలకడఁజెందును.

24. అనిచ్ఛయాప్యతోధ్యాయ న్విందత్యాత్మనిసంస్థితిం।
విచారకస్తువిజ్ఞాయ భవేదాత్మనిసంస్థితః॥

ఇందువలన యాత్మరూపమును గన్గొనవలెనని కోరక ధ్యానించుచున్నవాఁడును యాత్మయందలి నిలకడఁ జెందుచున్నాడు. ఆత్మనుగుఱించి విమర్శించువాడు యాత్మరూపముఁ దెలిసికొని యాత్మయందు లీనమగుచున్నాడు.

25. ధ్యాయతో దేవతాం మన్త్ర మన్యద్వాలక్ష్యముత్తమం।
ధ్యేయమాత్మమహాజ్యోతి ష్యంతతో లీనతాం వ్రజేత్॥

దేవతను, మంత్రమును, ధ్యానింపదగిన యుత్తమమగు మఱియొక లక్ష్యమునుగాని ధ్యానింపుచున్నవాని ధ్యేయవస్తువు కడపట యాత్మ యను గొప్ప వెలుగునందు లీనమగుచున్నది.

26. గతిరేవంద్వయో రేకా ధ్యాతుశ్చాత్మవిమర్శినః।
ధ్యాయన్నేకః ప్రశాంతస్స్యాత్ అన్యోవిజ్ఞాయశామ్యతి॥

ఒకడు ధ్యానింపుచున్నవాడై శాంతుడగును, మఱియొకడు తెలిసికొని నెమ్మదిఁ జెందుచున్నాడు. ఇవ్విధముగ యాత్మను విమర్శించువానికిని, ధ్యానము సేయువానికిని గతియొక్కటియే.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే ఆత్మవిచారాధికారి
తదంగనిరూపణంనామ
సప్తమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణ శిష్యుండును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఆత్మవిచారాధికారి తదంగనిరూపణమను
ఏడవ అధ్యాయము.

---

# అష్టమోఽధ్యాయః.

## ఆ శ్ర మ వి చా రః.

1. కార్ష్ణేరేవాపరం ప్రశ్నం నిశమ్య భగవాన్మునిః।
చాతురాశ్రమ్యసంబద్ధ మధికారంన్యరూపయత్॥

## ఎనిమిదవ అధ్యాయము.

కార్ష్ణి యొక్కయే మఱియొక ప్రశ్న నాలకించి నాలుగు ఆశ్రమములకు సంబంధించు నధికారమును రమణభగవంతుడు నిరూపించెను.

2. బ్రహ్మచారీగృహీవాపి వానప్రస్థోథవాయతిః।
నారీవావృషలోవాపి పక్వోబ్రహ్మవిచారయేత్॥

బ్రహ్మచారియు గృహస్థుడును వానప్రస్థుడును లేక యతియును స్త్రీయైనను శూద్రుడైనను పరిపాకముఁ జెందిన యెవరైనను బ్రహ్మస్వరూపమును విచారింపవచ్చును.

3. సోపానవత్పరంప్రాప్తుం భవిష్యత్యాశ్రమక్రమః।
అత్యంతపక్వచిత్తస్య క్రమాపేక్షానవిద్యతే॥

ఆశ్రమములయొక్క వరుస సోపానములవలె పరస్వరూపమును (అనగా ఆత్మస్వరూపమును) బొందుటకు ఆధారమగుచున్నది. మిగుల పరిపక్వమగు చిత్తముగలవారికి ఆశ్రమక్రమము ననుసరించుట యనవసరము.

4. గతయేలోకకార్యాణా మాదిశంత్యాశ్రమక్రమం।
ఆశ్రమత్రయధర్మాణాం నజ్ఞానప్రతికూలతా॥

లోకమునఁ జేయదగిన పనులకాశ్రమములవరుస యాధారమగుచున్నది. బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థములను మూడు యాశ్రమముల ధర్మములు యాత్మజ్ఞానమున కనుకూలించునవియేగాని ప్రతికూలములుకావు.

5. సన్న్యాసోనిర్మలంజ్ఞానం నకాషాయోనముండనం।
ప్రతిబంధక బాహుళ్య వారణాయాశ్రమోమతః॥

పరిశుద్ధ జ్ఞానమే సన్యాసముగాని కాషాయవస్త్రములు ధరించుటయు ముండనమును సన్యాసముకాదు. కొన్ని ప్రతిబంధకములను నివారించుకొను నిమిత్తము ఆశ్రమస్వీకారమేర్పడినది.

6. బ్రహ్మచర్యాశ్రమేయస్య శక్తిరుజ్జృంభతేవ్రతైః।
విద్యయాజ్ఞానవృద్ధ్యాచ సపశ్చాత్ప్రజ్వలిష్యతి॥

బ్రహ్మచర్యాశ్రమమున యెవనికి వ్రతములచే విద్యచే జ్ఞానాభివృద్ధిచే శక్తి యతిశయింపుచున్నదో వాఁడు వెనుకటి యాశ్రమములలో ప్రకాశింపగలఁడు.

7. బ్రహ్మచర్యేణశుద్ధేన గృహీత్వేనిర్మలోభవేత్।
సర్వేషాముపకారాయ గృహస్థాశ్రమఉచ్యతే॥

పరిశుద్ధమగు బ్రహ్మచర్యముచే గృహస్థాశ్రమమున నిర్మలుఁడగును. గృహస్థాశ్రమము ముఖ్యముగ లోకోపకారమునకాధారమగుచున్నది.

8. సర్వథావీతసంగస్య గృహస్థస్యాపిదేహినః।
పరంప్రస్ఫురతిజ్యోతి స్తత్రనైవాస్తిసంశయః॥

[తామరాకులో నీటి బిందువు అంటక నిలుచునటుల,] సంసారమున సుఖదుఃఖముల నంటక యున్నవాఁడగు గృహస్థుఁడైన పురుషునకును యాత్మప్రకాశము మిగులఁ బ్రకాశింపుచున్నది. అందు సంశయము లేదు.

9. తపస్స్వాశ్రమఃప్రోక్త స్తృతీయఃపండితోత్తమైః।
అభార్యోవాసభార్యోవా తృతీయాశ్రమభాగ్భవేత్॥

మూఁడవదగు వానప్రస్థాశ్రమము తపస్సునకాధారమని వేత్తలు జెప్పుచున్నారు. భార్యతోఁగూడనివాఁడై లేక భార్యతోఁ గూడినవాఁడై మూఁడవ యాశ్రమమునఁ జేరవచ్చును.

10. తపసాదగ్ధపాపస్య పక్వచిత్తస్యయోగినః।
చతుర్థ ఆశ్రమః కాలే స్వయమేవ భవిష్యతి॥

తపస్సుచే పాపములఁ బోగొట్టికొనిన వాడును పరిపక్వమైన చిత్తము గలవాడును అగు యోగికి నాలుగవ యాశ్రమము (సన్యాసము) తనంతనే కాలములో గలుగుచున్నది.

11. ఏషప్రాగుక్తఏవాబ్దే త్వష్టమేద్వాదశేపునః।
ఉపదేశో భగవత స్సప్తమాష్టమయోరభూత్॥

ఈ సప్తమాష్టమాధ్యాయముల యుపదేశము 1917 ఆగష్టు పండ్రెండవ తేదీని జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే ఆశ్రమ విచారో నామ
అష్టమోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఆశ్రమవిచారమను ఎనిమిదవ అధ్యాయము.

---

## నవమోధ్యాయః

## గ్రంథిభేదకథనం.

1. చతుర్దశేష్టమేరాత్రౌ మహర్షింపృష్టవానహం।
గ్రంథిభేదంసముద్దిశ్య విదుషాంయత్రసంశయః॥

## తొమ్మిదవ అధ్యాయము.

ఆగష్టు పదునాల్గవ తేదిరాత్రి సర్వవిద్వాంసులకు సందేహాస్పదమగు గ్రంథి భేదమును గుఱించి నేనడిగితిని.

2. తమాకర్ణ్యమమప్రశ్నం రమణో భగవానృషిః।
ధ్యాత్వాదివ్యేనభావేన కించిదాహమహామనాః॥

గొప్ప మనస్సుగల భగవంతుడగు రమణఋషి ఆ నా ప్రశ్నను విని కొంచెము కాలము దివ్యభావముచే ధ్యానించి పలికెను.

3. శరీరస్యాత్మనశ్చాపి సంబంధో గ్రంథిరుచ్యతే।
సంబంధేనైవశారీరం భవతిజ్ఞానమాత్మనః॥

శరీరముయొక్కయు యాత్మయొక్కయు సంబంధము గ్రంథి (ముడి) యని జెప్పబడుచున్నది. ఆత్మయొక్క సంబంధముచేతనే శరీరసంబంధి యగు జ్ఞానము గలుగుచున్నది.

4. శరీరంజడమేవస్యా దాత్మాచైతన్యమిష్యతే।
ఉభయోరపిసంబంధో విజ్ఞానేనానుమీయతే॥

శరీరము జడస్వరూపముగ నుండును. ఆత్మ చైతన్యముగనుండును. జ్ఞానముచే రెంటియొక్క సంబంధమూహింపబడుచున్నది.

5. చైతన్యచ్ఛాయయాశ్లిష్టం శరీరంతాతచేష్టతే।
నిద్రాదాగ్రహణాభావా దూహ్యతేస్థానమాత్మనః॥

ఓ తండ్రీ! ఆత్మయొక్క ఛాయచే నావరింపబడినదై శరీరము కదలుచున్నది. నిద్ర మున్నగు వాటియందు ఆత్మ శరీరమును గ్రహించ నందువలన యాత్మకు స్థాన మూహింపబడుచున్నది.

6. సూక్ష్మాణాంవిద్యుదాదీనాం స్థూలేతంత్ర్యాదికేయథా।
తథాకళేబరేనాడ్యాం చైతన్యజ్యోతిషోగతిః॥

సూక్ష్మములగు మెఱుపు మున్నగు వానియొక్క విద్యుచ్ఛక్తి స్థూల

ములగు తంతి మున్నగు వాటియందువలె చైతన్యప్రకాశముయొక్క గతి శరీరములోని నాడిలో నగుచున్నది.

7. స్థలమేకముపాశ్రిత్య చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
సర్వంభాసయతే దేహం భాస్కరోభువనంయథా॥

సూర్యుడు లోకమునువలె చైతన్యముయొక్క వెలుగు యొక స్థలము నాశ్రయించి ప్రకాశించునదియై దేహమునంతయుఁ ప్రకాశింపజేయుచున్నది.

8. వ్యాప్తేనతత్ప్రకాశేన శరీరేత్వనుభూతయః।
స్థలంత దేవహృదయం సూరయస్సంప్రచక్షతే॥

ఆయాత్మ ప్రకాశము శరీరమునందు వ్యాపించినందున యనుభవములు గలుగుచున్నవి. ఆయాత్మజ్యోతియుండు స్థలమునే విద్వాంసులు హృదయమని వక్కాణింపుచున్నారు.

9. నాడీశక్తివిలాసేన చైతన్యాంశుగతిర్మతా।
దేహస్యశక్తయస్సర్వాః పృథఙ్నాడీరుపాశ్రితాః॥

నాడులయందలి శక్తులయొక్క విలాసముచే చైతన్యకిరణముల గతి యేర్పడుచున్నది. దేహముయొక్క శక్తులన్నియు వేఱుగ నాడుల నాశ్రయించి యున్నవి.

10. చైతన్యంతు పృథఙ్నాడ్యాం తాంసుషుమ్నాంప్రచక్షతే।
ఆత్మనాడీంపరామేకే పరేత్వమృతనాడికాం॥

చైతన్యము యొక నాడియందున్నది. దానిని సుషుమ్న యని వచింపుచున్నారు. కొందఱు దానిని యాత్మనాడి, పరానాడి యని చెప్పుచున్నారు. మఱికొందఱు దానిని యమృతనాడియనుచున్నారు.

11. సర్వం దేహంప్రకాశేన వ్యాప్తోజీవోభిమానవాన్।
మన్యతే దేహమాత్మానం తేనభిన్నంచవిష్టపం॥

ప్రకాశముచే దేహమునందంతయు వ్యాపించి జీవుడభిమానముగల వాడై దేహమును యాత్మయనియు లోకము తనకంటె వేఱనియుఁ దలచుచున్నాడు.

12. అభిమానంపరిత్యజ్య దేహేచాత్మధియంసుధీః।
విచారయేచ్ఛేదేకాగ్రో నాడీనాం మథనంభవేత్॥

బుద్ధిమంతుడభిమానమును దేహమునందాత్మయను బుద్ధియు విడచి నిశ్చలుండై యాత్మయొక్క స్థితిని విచారించినట్లయిన నాడులయొక్క మథనము కలుగును.

13. నాడీనాంమథనేనైవ మాత్మాతాభ్యఃపృథక్ కృతః।
కేవలామమృతాంనాడీ మాశ్రిత్యప్రజ్వలిష్యతి॥

ఇవ్విధముగ నాడుల శోధించినందుచే (అనగా మథనముచే) యాత్మ యా నాడులనుండి వేఱుచేయబడినదై కేవల మమృతనాడి నాశ్రయించి ప్రకాశింపగలదు.

14. ఆత్మనాడ్యాంయదాభాతి చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
కేవలాయాంతదానాన్య దాత్మనస్సంప్రభాసతే॥

కేవల మాత్మనాడియందు చైతన్యప్రకాశము ప్రకాశించుచున్నపుడు ఆత్మకంటె వేఱేమియు గానరాదు.

15. సాన్నిధ్యాద్భాసమానంవా నపృథక్ ప్రతితిష్ఠతి।
జానాతిస్పష్టమాత్మానం సదేహమివపామరః॥

సాన్నిధ్యబలముచే నేదియైన గ్రహింపఁబడినను వేఱుగా నది తలపబడదు. పామరుఁడు తన దేహమును బాగుగ గుర్తెఱిగినటుల జ్ఞాని యాత్మను తెలిసికొనుచున్నాడు.

16. ఆత్మైవభాసతేయస్య బహిరంతశ్చసర్వతః।
పామరస్యేవరూపాది సభిన్నగ్రంథిరుచ్యతే॥

పామరునికి రూపము మొదలగునది యంతట యున్నటుల దోచి నట్లు యే వేత్తకు ఆత్మ వెలుపల లోపలఁ దోచుచున్నదో (అనగా ప్రకాశింపుచున్నదో) వాడు గ్రంథులను (ముడులను) భేదించినవాడు.

17. నాడీబంధోఽభిమానశ్చ ద్వయంగ్రంథిరుదీర్యతే।
నాడీబంధేనసూక్ష్మోఽపి స్థూలంసర్వం ప్రపశ్యతి॥

నాడీబంధము యభిమానము అని గ్రంథులు రెండు. నాడీబంధ ముచే స్థూలమునంతయు సూక్ష్మమగు జ్యోతిస్సు కన్గొనుచున్నది.

18. నివృత్తంసర్వనాడీభ్యో యదైకాంనాడికాంశ్రితం।
భిన్నగ్రంథితదాజ్యోతి రాత్మభావాయకల్పతే॥

అన్నినాడులనుండి మఱలినదై జ్యోతిస్సు యెప్పుడొకనాడి నే యాశ్రయించియున్నదో అప్పుడు గ్రంథులను భేదించుకొని యాత్మస్థితి నొందుచున్నది.

19. అగ్నితప్తమయోగోళం దృశ్యతేఽగ్నిమయంయథా।
స్వవిచారాగ్నిసంతప్తం తథేదంస్వమయంభవేత్॥

అగ్నిలో కాలిన యినుపచిట్టె మగ్నిరూపమయినటుల యాత్మ విచారమను యగ్నిచేత తప్తమైన శరీర మాత్మజ్యోతిర్మయమగును.

20. శరీరాదిజుషాంపూర్వ వాసనానాంక్షయస్తదా।
కర్తృత్వమశరీరత్వా న్నైవతస్యభవిష్యతి॥

అప్పుడు శరీరము మున్నగు వాని నాశ్రయించిన పూర్వవాసనలన్ని యు నశింపుచున్నవి. ఆత్మ శరీరికానందున కర్తృత్వమాత్మకు లేదు.

21. కర్తృత్వాభావతఃకర్మ వినాశోఽస్యసమీరితః।
తస్యవస్త్వంతరాభావా త్సంశయానామనుద్భవః॥

ఈయాత్మకు కర్తృత్వములేనందున కర్మవినాశము చెప్పబడియె. దానికి వేఱువస్తువు లేనందున సంశయములు గలుగవు.

22. భవితానపునర్బద్ధో విభిన్న గ్రంథిరేకదా।
స్థితిః పరమాశక్తి స్సాశాంతిః పరమామతా॥

ఒక సమయమున ముడులఁ ద్రెంచుకొనిన వాడు మఱల బద్ధుడు గాడు. ఇదియే ఉత్తమమగుస్థితి. ఇదియే గొప్పశక్తి. ఇదియే సర్వోత్తమమగు శాంతి.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
గ్రంథిభేదకథనం నామ నవమోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునను శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమునందు గ్రంథిభేదకథనమను
తొమ్మిదియవ అధ్యాయము.

---

## దశమోఽధ్యాయః

## సంఘవిద్యా.

1. యతినోయోగనాథస్య మహర్షి రమణస్యచ।
దశమే త్రనిబధ్నీమ స్సంవాదంసంఘహర్షదం॥

### పదియవ అధ్యాయము.

యతియగు యోగనాథునియొక్కయు మహర్షియగు రమణుని యొక్కయు సంఘమునకు సంతోషమును గలుగఁజేయు సంవాద మీపదియవ యధ్యాయమున బొందుపఱచుచున్నారము.

యోగనాథోవాచ.

2. సాంఘికస్యచసంఘస్య కస్సంబంధోమహామునే।
సంఘస్యశ్రేయసేనాథ తమేతంవక్తుమర్హసి॥

యోగనాథుని వాక్యము.

ఓ మహర్షీ! సాంఘికునకును సంఘమునకును సంబంధమేమి? సంఘముయొక్క శ్రేయస్సుకై యీవిషయముఁ జెప్పవలయును.

భగవానువాచ.

3. జ్ఞేయశ్శరీరవత్సంఘ స్తత్తదాచారశాలినాం।
అంగానీవాత్రవిజ్ఞేయా స్సాంఘికాస్సాధుసత్తమ॥

భగవంతుని వాక్యము.

ఆయా యాచారముల ననుసరించువారికి సంఘము శరీరమువంటి దని తెలిసికొనవలయును. ఓ సాధుశ్రేష్ఠా! సాంఘికులీసంఘమునకు అవయవములవంటివారని గుర్తెఱుగవలయును.

4. అంగంయథాశరీరస్య కరోత్యుపకృతింయతే।
తథోపకారంసంఘస్య కుర్వన్ జయతిసాంఘికః॥

శరీరమున కంగ ముపకృతిఁజేసినటుల సంఘమున కుపకార మొనర్చు సాంఘికుఁడు జయమునందుచున్నాడు.

5. సంఘస్యవాఙ్మనఃకాయై రుపకారోయథాభవేత్।
స్వయంతథాచరన్నిత్యం స్వకీయానపిబోధయేత్॥

ఈప్రపంచమునందలి తాను మనోవాక్కాయముచేత సంఘమున కుపకారముఁ గలుగునటుల తిరుగుచు, తనవారి నందఱిని, మేల్కొలుప వలయును.

6. ఆనుకూల్యేనసంఘస్య స్థాపయిత్వానిజంకులం।
సంఘస్యైవతతోభూత్యై కుర్యాద్భూతియుతంకులం॥

తనయొక్క కులము సంఘమున కనుకూలముగ నేర్పఱచి, సంఘముయొక్క సంపదకై కులమును సంపదగలదానినిగ నొనర్పవలయును.

యోగనాథ ఉవాచ.

7. శాంతిం కేచిత్ప్రశంసంతి శక్తిం కేచిన్మనీషిణః।
అనయోఃకోగుణోజ్యాయాన్ సంఘక్షేమకృతేమునే॥

యోగనాథుని వాక్యము.

సంఘముయొక్క క్షేమమును జేయుటకై కొందఱు శాంతి యుండవలయునని మఱికొందఱు విద్వాంసులు శక్తియుండవలయుననియుఁ జెప్పుచున్నారు. ఇందులో ఏది గొప్పది?

భగవానువాచ.

8. స్వమనశ్శుద్ధయేశాంతి శ్శక్తిస్సంఘస్యవృద్ధయే।
శక్త్యాసంఘంవిధాయోచ్చై శ్శాంతింసంస్థాపయేత్తతః॥

భగవంతుని వాక్యము.

తనయొక్క మనశ్శుద్ధికై శాంతియు సంఘముయొక్క వృద్ధికై శక్తియు నుపయోగపడుచున్నవి. శక్తిచే సంఘమును గొప్పదానినిగ నొనర్చి వెనుక శాంతిని స్థాపించవలయును.

యోగనాథ ఉవాచ.

9. సర్వస్యాపిచసంఘస్య నరాణామృషికుంజర।
గంతవ్యంసముదాయేన కింపరంధరణీతలే॥

యోగనాథుని వాక్యము.

ఓ ఋషిశ్రేష్ఠుడా! సంఘమునందు జేరిన మనుష్యసముదాయముచే భూమియందు బొందఁదగిన ఉత్తమమైన ప్రయోజనమేది?

భగవానువాచ.

10. సముదాయేన సర్వస్య సంఘస్యతనుధారిణాం।
సౌభ్రాత్రం సమభావేన గంతవ్యంపరముచ్యతే॥

భగవంతుని వాక్యము.

సంఘమునందంతయు జేరిన మనుష్యసముదాయమునకు సమభావముగలిగి సహోదరులుగ నుండుటయే యుత్తమమగు పొందదగిన ఫలమని చెప్పబడుచున్నది.

11. సౌభ్రాత్రేణపరాశాంతి రన్యోన్యం దేహధారిణాం।
తదేయం శోభతేసర్వా భూమిరేకం గృహంయథా॥

తమలోం దాము యన్నదమ్ములుగ మెలగుటచే మానవులకెల్ల శాంతి కలుగును. అప్పుడీభూమియంతయు నొక ఇల్లువలె ప్రకాశించును.

12. అభూత్పంచదశేఘస్రే సంవాదస్సోయమష్టమే।
యోగనాథస్యయతినో మహర్షేశ్చదయావతః॥

ఎనిమిదవ మాసమున పదియైదవ వాసరమున యోగనాథయతికిని దయగల మహర్షికి నీసంవాదము జఱిగెను.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సంఘవిద్యానామ దశమోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
శ్రీ రమణ శిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున సంఘవిద్య యను
పదియవ యధ్యాయము.

## ఏకాదశోఽధ్యాయః.

### జ్ఞానసిద్ధి సామరస్య కథనం.

1. షోడశేదివసేరాత్రౌ వివిక్తే మునిసత్తమం।
గురుం బ్రహ్మవిదాం శ్రేష్ఠం నిత్యమాత్మనిసంస్థితం॥

2. ఉపగమ్య మహాభాగం సోఽహంకైతవమానవం।
రమణంస్తుతవానస్మి దుర్లభజ్ఞానలబ్ధయే॥

### పదునొకండవ అధ్యాయము.

పదియాఱవదినము రాత్రియందు రహస్యస్థలమున బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడును, యెల్లప్పుడాత్మనిష్ఠయందుండువాఁడును, ఋషిశ్రేష్ఠుడును, గొప్ప మహిమగలవాఁడును, నెపముచే మనుష్యుఁడుగ యవతరించిన దేవుఁడగు రమణుని గొప్ప జ్ఞానము గలుగుటకై స్తోత్రమొనర్చితిని.

3. త్వయ్యేవ పరమానిష్ఠా త్వయ్యేవ విశదామతిః।
అంభసామివవారాశి ర్విజ్ఞానానాంత్వమాస్పదం॥

నీయందే యుత్తమమగు నిలకడ, నీయందే నిర్మలమగు బుద్ధి, ఉదకమునకు సముద్రమువలె విజ్ఞానమున కీవు తావు.

4. త్వంతుసప్తదశేవర్షే బాల్యఏవమహాయశః।
లబ్ధవానసివిజ్ఞానం యోగినామపిదుర్లభం॥

నీవు పదియేడవ వత్సరమున బాల్యమునందే యోగులకైనను పొందనలవిగాని విజ్ఞానమును బొందితివి.

5. సర్వేదృశ్యాఇమేభావాః యస్యఛాయామయాస్తవ।
తస్యతేభగవన్నిష్ఠాం కోనువర్ణయితుంక్షమః॥

చూడదగిన ఈ సకలవస్తువులు యే నీకు నీడరూపములుగ నున్నవో, ఓ! భగవంతుడా! ఆ నీయొక్క నిలకడను వర్ణించుట కెవఁడు శక్తుఁడగును.

6. మజ్జతాంఘోరసంసారే వ్యాపృతానామితస్తతః।
దుఃఖంమహత్తితీర్షూణాం త్వమేకాపరమాగతిః॥

భయంకరమగు సంసారమున మునుగుచున్న వారై యీవలావల బడుచున్నవారై గొప్ప కష్టమును దాట నిశ్చయించువారికి నీవొక్కఁడవే ముఖ్యమగు గతి.

7. పశ్యామి దేవదత్తేన జ్ఞానేనత్వాంముహుర్ముహుః।
బ్రహ్మణ్యానాంవరంబ్రహ్మన్ సుబ్రహ్మణ్యంనరాకృతిం॥

బ్రహ్మనిష్ఠగలవారిలో శ్రేష్ఠుఁడగు మనుష్యాకృతి దాల్చిన సుబ్రహ్మణ్యుఁడవని నేను నిన్ను మాటిమాటికి దివ్యజ్ఞానముచేఁ జూచుచున్నాను.

8. నత్వంస్వామిగిరౌనాథ నత్వంతణికపర్వతే।
నత్వం వేంకటశైలాగ్రే శోణాద్రావసివస్తుతః॥

స్వామిమలయందును చిరుతనికొండయందును తిరుపతికొండయందును నీవిప్పుడు వసించుటలేదు. అరుణాచలమునందున్నావు.

9. భూమవిద్యాంపురానాథ నారదాయమహర్షయే।
భవాన్ శుశ్రూషమాణాయ రహస్యాముపదిష్టవాన్॥

పరిచర్య యొనర్చుచున్న నారదమహర్షికి రహస్యమగు భూమవిద్యను పూర్వ ముపదేశించితివి కదా!

10. సనత్కుమారంబ్రహ్మర్షిం త్వామాహుర్వేదవేదినః।
ఆగమానాంతువేత్తారస్సుబ్రహ్మణ్యంసురర్షభం॥

వేదవేత్తలు నిన్ను సనత్కుమారుఁడను బ్రహ్మర్షి యని వచింపుచున్నారు. శాస్త్రజ్ఞులు సుబ్రహ్మణ్యుఁడవని చెప్పుచున్నారు.

11. కేవలంనామభేదో౽యం వ్యక్తిభేదో౽నవిద్యతే।
సనత్కుమారస్స్కందశ్చ పర్యాయాతవతత్వతః॥

ఇటుల జెప్పుట పేరులలో భేదమే గాని రూపభేదము గాదు. సనత్కుమారుఁడు స్కందుఁడు అను నీరెండు పర్యాయార్థక నామములు.

12. పురాకుమారిలో౽నామ భూత్వాబ్రాహ్మణసత్తమః।
ధర్మంవేదోదితంనాథ త్వంసంస్థాపితవానసి॥

పూర్వము కుమారిలుఁడను ప్రసిద్ధిజెందిన బ్రాహ్మణశ్రేష్ఠుఁడవుగ యుండి వేదమునందుఁ జెప్పబడిన ధర్మములను స్థాపించినవాఁడవైతివి.

13. జైనైర్వ్యాకులితేధర్మే భగవన్ద్రవిడేషుచ।
భూత్వాత్వంజ్ఞానసంబంధః భక్తింస్థాపితవానసి॥

ఓ, భగవంతుఁడా! ద్రవిడ దేశములయందు జైనులు వైదికధర్మములఁ జెఱచునపుడు నీవు జ్ఞానసంబంధమూర్తివిగ యవతరించి భక్తిమార్గమును స్థాపించితివిగదా.

14. అధునాత్వంమహాభాగ బ్రహ్మజ్ఞానస్యగుప్తయే।
శాస్త్రజ్ఞానేనసంతృప్తైః నిరుద్ధస్యాగతో౽ధరాం॥

ఓ, మహిమగలవాఁడా! ఇప్పుడు శాస్త్రజ్ఞానముచేఁ దృప్తిజెంది యనుభవజ్ఞానము లేని వారిచే చెఱుపబడిన బ్రహ్మజ్ఞానానుభవముఁ దెలిపి రక్షించుటకై భూమియందవతరించితివి.

15. సందేహాబహవో౽నాథ శిష్యాణాంవారితాస్త్వయా।
ఇమంచమమసందేహం నివారయితు మర్హసి॥

శిష్యుల కనేక సందేహములఁ బోగొట్టితివి. ఈ నాసందేహమును కూడ బోగొట్ట నర్హుడగుచున్నావు.

16. జ్ఞానస్యచాపిసిద్ధీనాం విరోధఃకింపరస్పరం।
ఉతాహోకోపిసంబంధం వర్తతేమునికుంజర॥

జ్ఞానమునకును అణిమాది సిద్ధులకును పరస్పరము విరోధమా లేక సంబంధ మున్నదా ?

17. మయ్యేవంభగవాన్పృష్టః రమణోనుతిపూర్వకం।
గభీరయాదృశావీక్ష్య మామిదం వాక్యమబ్రవీత్॥

ఇవ్విధముగ స్తోత్రపూర్వకముగ యడిగిన నన్ను గురించి గంభీరముగ జూచి భగవంతుఁడగు రమణఋషి ఈమాట చెప్పెను.

18. సహజాంస్థితిమారూఢః స్వభావేన దినేదినే।
తపశ్చరతిదుర్ధర్షం నాలస్యంసహజస్థితౌ॥

సహజమగు నిలకడను జెందిన వాఁడు స్వభావముగ ప్రతి దినమున యశక్యమగు తపంబొనరించుచున్నాడు.

19. తపస్తదేవదుర్ధర్షం యన్నిష్ఠాసహజాత్మని।
తేననిత్యేనతపసా భవేత్పాకఃక్షణేక్షణే॥

ఆత్మయందలి సహజమగు నిలకడయె యలవిగాని తపంబు. ఆ యెడ తెగని తపస్సుచేఁ బ్రతిక్షణమును పరిపాకము కలుగును.

20. పరిపాకేనకాలేస్యు స్సిద్ధయస్తాతపశ్యతః।
ప్రారబ్ధంయదితాభిస్స్యా ద్విహారోజ్ఞానినోపిచ॥

నిత్యాత్మదృష్టి గలవానికి తపఃపరిపాకముచే పక్వకాలమునందు సిద్ధులు కలుగును. ప్రారబ్ధమున్నయెడల జ్ఞానికూడా వాటితో విహరించును.

21. యథాప్రపంచగ్రహణే స్వరూపాన్నేతరన్మునేః।
సిద్ధయఃక్రియమాణాశ్చ స్వరూపాన్నేతరత్తథా॥

మననశీలునికి ప్రపంచము యాత్మరూపముకంటె వేఱుగానియటుల దోఁచువిధమున, తపస్సుచే గలుగు సిద్ధులును యాత్మరూపముకంటె ఇతరములని దోఁచవు.

22. భవేన్నయస్య ప్రారబ్ధం శక్తిపూర్ణోప్యయంమునిః।
అతరంగ ఇవాంభోధిః సకించిదపిచేష్టతే॥

ఎవనికి ప్రారబ్ధము లేదో ఆ ముని సమగ్రమగు శక్తిగలవాఁడై నను అలలులేని సముద్రమువలె కొంచెమైనను చలింపఁడు.

23. నాన్యంమృగయతేమార్గం నిసర్గాదాత్మనిష్ఠితః॥
సర్వాసామపిశక్తీనాం సమష్టిస్స్వాత్మనిష్ఠితిః॥

స్వభావముగ యాత్మయందు నిలకడఁ జెందినవాఁడు వేఱుమార్గమును వెదకఁడు. తనకాత్మయందలి నిలకడఁ గలుగుటయే సకలములగు శక్తులయొక్క చేరిక.

24. అప్రయత్నేనయత్తప స్సహజాస్థితిరుచ్యతే।
సహజాయాంస్థితౌ పాకా చ్ఛక్తీనాముద్భవోమతః॥

ప్రయత్నములేక కలిగిన తపస్సు సహజమగు నిలకడయని చెప్పఁబడుచున్నది. సహజమగు నిలకడయందు శక్తులుత్పత్తి జెందును.

25. పరీవృతోపిబహుభిః నిత్యమాత్మనిసంస్థితః।
ఘోరంతపశ్చరత్యేవ నతస్యైకాంతకామితా॥

తన్ను నేకులు జుట్టుకొనియున్నను సహజస్థితి గలవాఁడు దుష్కరంబగు తపంబాచరింపుచునే యున్నాఁడు. అతని కేకాంతముగ నుండవలసిన యవసరము లేదు.

26. జ్ఞానంశక్తేరపేతంయో మన్యతేనైవవేదసః।
సర్వశక్తేభితఃపూర్ణే స్వస్వరూపేహిబోధవాన్॥

ఎవడు జ్ఞానమును శక్తితోఁ జేరనిదని తలచుచున్నాడో వాఁడు తెలియనివాఁడు. జ్ఞాని అన్నిటియందు శక్తిఁగలదియై యంతట నిండినదైన తనదగు యాత్మరూపమున నిలకడఁ జెందియున్నవాఁడుగదా.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానసిద్ధసామరస్య కథనంనామ
ఏకాదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీ రమణశిష్యుండును వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానసిద్ధ సామరస్య కథనమను
పదునొకండవ అధ్యాయము.

---

## ద్వాదశోధ్యాయః.

### శక్తి విచారః.

1. ఏకోనవింశేదివసే భారద్వాజో మహామనాః।
కపాలీకృతిషుజ్యాయా నపృచ్ఛత్ రమణంగురుం॥

పండ్రెండవ అధ్యాయము.

పందొమ్మిదవ వాసరమున భరద్వాజ గోత్రమున యుద్భవించిన వాఁడును, గొప్ప మనసుగలవాఁడును, విద్వాంసులలో శ్రేష్ఠుండునగు కపాలి రమణ గురుని ప్రశ్నించెను.

కపాల్యువాచ.

2. విషయీవిషయోవృత్తి రితీదంభగవం స్త్రికం।
జ్ఞానినాంపామరాణాంచ లోకయాత్రాసుదృశ్యతే॥

కపాలి వాక్యము.

విషయి అనగా అహంకారి, విషయమనగా రూపాదికము, వృత్తి (రెంటియొక్క సంబంధముచేనగు) వ్యాపారము, అను మూడు లోకమునందు పండిత పామరులకు సమానముగా నున్నవి.

3. అథ కేనవిశేషేణ జ్ఞానిపామరతోఽధికః।
ఇమం మే నాథ సందేహం నివర్తయితుమర్హసి॥

ఇంక నే విశేషముచే జ్ఞాని పామరునికంటె నధికుఁడు? ఈ సందేహముఁ బోఁగొట్టవలయును.

భగవానువాచ.

4. అభిన్నో విషయీ యస్య స్వరూపాన్మనుజర్షభ।
వ్యాపారవిషయౌ భాతః తస్యాభిన్నౌ స్వరూపతః॥

భగవంతుని వాక్యము.

పురుష శ్రేష్ఠుఁడా! ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తివేఱుగా ననుభవింపఁబడదో ఆతనికి వ్యాపారవిషయములు కూడ స్వరూపముకంటె భిన్నముగా భాసింపవు.

5. విభిన్నో విషయీ యస్య స్వరూపాదభిమానినః।
వ్యాపారవిషయౌ భాతః తస్య భిన్నౌ స్వరూపతః॥

అభిమానముగల ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తి భిన్నముగా నుండునో వానికి వ్యాపారవిషయములు స్వరూపముకంటె భేదము నొందినటుల దోఁచుచున్నవి.

6. భేదాభాసే విజానాతి జ్ఞాన్యభేదం తు తాత్వికం।
భేదాభాసవశం గత్వా పామరస్తు విభిద్యతే॥

భేదముగ దోఁచినటులుండినను యచ్చట జ్ఞానముగలవాఁడు తత్వమునకు సంబంధించు యభేదమునే గ్రహింపుచున్నాడు. భేదముగ

ప్రకాశించుటకు భ్రమచే నధీనతను జెంది పామరుఁడు వేఱు జెందు చున్నాడు.

కపాల్యువాచ.

7. నాథయస్మిన్నిమే భేదా భాసంతే త్రిపుటీమయాః।
శక్తిమద్వా స్వరూపం తత్ ఉతాహోశక్తివర్జితం॥

కపాలి వాక్యము.

ఓ. గురురాయా! ఈ భేదము లెచ్చట ముప్పిరి గొనియున్నవో ఆ స్వరూపము శక్తిగలదా, లేనిదా, చెప్పుము.

భగవానువాచ.

8. వత్సయస్మిన్నిమే భేదా భాసంతే త్రిపుటీమయాః।
సర్వశక్తం స్వరూపంత దాహుర్వేదాంత వేదినః॥

భగవంతుని వాక్యము.

ఓ. బిడ్డా! ఈ భేదము లెచ్చట ముప్పిరి గొనియున్నవో యాస్వరూపమును వేదాంతవేత్తలు సర్వశక్తులు గలదానినిగ వచింపుచున్నారు.

కపాల్యువాచ.

9. ఈశ్వరస్యతుయాశక్తి ర్గీతా వేదాంత వేదిభిః।
అస్తివాచలనంతస్యా మాహోస్విన్నాథనాస్తివా॥

కపాలి వాక్యము.

వేదాంత వేత్తలు దేనిని ఈశ్వరునియొక్క శక్తిగ స్తుతింపుచున్నారో దానియందు చలనమున్నదా లేదా?

భగవానువాచ.

10. శక్తేస్సంచలనాదేవ లోకానాంతాతసంభవః।
చలనస్యాశ్రయోవస్తు నసంచలతికర్హిచిత్॥

భగవంతుని వాక్యము.

శక్తియొక్క కదలికవలన తండ్రీ! లోకములయొక్క యుత్పత్తి గలుగుచున్నది. చలనమున కాశ్రయమగు వస్తువు యెకప్పుడును కదలక యున్నది.

11. అచలస్యతుయచ్ఛక్తే శ్చలనంలోకకారణం।
తామేవాచక్షతేమాయా మనిర్వాచ్యాంవిపశ్చితః॥

అచంచలమగు వస్తువు సంబంధమైన శక్తియొక్క యే చలనమును లోకకారణమనియెదరో దానినే చెప్పనలవిగాని మాయ అని విద్వాంసులు చెప్పుచున్నారు.

12. చంచలత్వంవిషయిణో యథార్థమివభాసతే।
చలనంనరశ్రేష్ఠ స్వరూపస్యతువస్తుతః॥

చలనము విషయియగు నహంకారికి నిజమగు దానివలె తోచుచున్నది. పురుషశ్రేష్ఠుఁడా! యాత్మకు చలనము నిజముగ లేదు.

13. ఈశ్వరస్యచశక్తేశ్చ భేదోదృష్టినిమిత్తకః।
మిథునంత్విదమేకంస్యాత్ దృష్టి శ్చేదుపసంహృతా॥

ఈశ్వరునికిని శక్తికిని భేదము దృష్టిచే గలిగినది. చూపును లోనికి ద్రిప్పిన ఈ దంపతులు (జంట) యొకటిగనే యుండును.

కపాల్యువాచ.

14. వ్యాపారఈశ్వరస్యాయం దృశ్యబ్రహ్మాండకోటికృత్।
నిత్యఃకింఅథవాఽనిత్యో భగవాన్వక్తుమర్హతి॥

కపాలి వాక్యము.

చూడతగిన యనేక బ్రహ్మాండముల సృజించు ఈశ్వరుని వ్యాపారము నిత్యమా లేక అనిత్యమా భగవంతుఁడా! చెప్పవలసినది.

భగవానువాచ.

15. నిజయాపరయాశక్త్యా చలన్నప్యచలఃపరః।
కేవలంమునిసంవేద్యం రహస్యమిదముత్తమం॥

భగవంతుని వాక్యము

తనదైన యుత్తమమగు శక్తిచే కదలుచున్న వాఁడైనను ప్రకృతి కంటె పరుఁడగు వాఁడు (ఆత్మ) కదలకయె యున్నాఁడు. కేవలము ఋషులచేఁ దెలియదగినది యుత్తమ రహస్యమిది.

16. చలత్వమేవవ్యాపారః వ్యాపారశ్శక్తిరుచ్యతే।
శక్త్యాసర్వమిదందృశ్యం ససర్జపరమఃపుమాన్॥

చలనమే వ్యాపారము. వ్యాపారమే శక్తి యని చెప్పబడుచున్నది. శక్తిచేఁ బరమపురుషుఁడు ఈ దృశ్యప్రపంచమునంతయు సృజించెను.

17. వ్యాపారస్తుప్రవృత్తిశ్చ నివృత్తిరితిచద్విధా।
నివృత్తిస్థాయత్రసర్వ మాత్మైవాభూదితిశ్రుతిః॥

వ్యాపారమున్ను ప్రవృత్తియనియు నివృత్తియనియు రెండువిధములుగ నున్నది. "యత్ర సర్వమాత్మైవాభూత్" అను శ్రుతి నివృత్తి పరమై యున్నది.

18. నానాత్వంద్వైతకాలస్థం గమ్యతేసర్వమిత్యతః।
అభూదితిపదేనాత్ర వ్యాపారఃకోఽపిగమ్యతే॥

సర్వమనుటచే ద్వైతసంకేత సమయసిద్ధమగు నానాత్వము దోఁచుచున్నది. అభూత్ (అయెను) అను పదముచే ఈ ప్రపంచమందలి వ్యాపారమొకటి దోఁచుచున్నది.

19. ఆత్మైవేతివినిర్దేశా ద్విశేషాణాంసమంతతః।
ఆత్మన్యేవోపసంహార స్తజ్జాతానాంప్రకీర్తితః॥

"ఆత్మగనే" యని నిర్దేశించుటవలన ఆయాత్మయం దుత్పత్తి జెందిన విశేషముల కన్నిటికిని ఆయాత్మయందే లయముఁ జెప్పబడెను.

20. వినాశక్తింనరశ్రేష్ఠ స్వరూపంనప్రతీయతే।
వ్యాపారఆశ్రయశ్చేతి ద్వినామాశక్తిరుచ్యతే॥

శక్తిలేక స్వరూపము ప్రకాశింపదు. వ్యాపారము, ఆశ్రయము అని శక్తి రెండుపేరులు గలదిగ జెప్పబడుచున్నది.

21. వ్యాపారోవిశ్వసర్గాది కార్యముక్తంమనీషిభిః।
ఆశ్రయోద్విపదాంశ్రేష్ఠ స్వరూపాన్నాతిరిచ్యతే॥

ప్రపంచముయొక్క సృష్టి మొదలగు కార్యమును వ్యాపారమని చెప్పుచున్నారు. ఓ మనుష్యశ్రేష్ఠుఁడా! స్వరూపమే ఆశ్రయము.

22. స్వరూపమన్యసాపేక్షం నైవసర్వాత్మకత్వతః।
శక్తింవృత్తింస్వరూపంచ యఏవంవేదవేదసః॥

సర్వస్వరూపమగుటవలన యాత్మరూప మితర వస్తువులయొక్క యపేక్షతోఁ గూడినదియె కాదు. ఈ విధముగా శక్తిని ఆశ్రయముగాను వ్యాపారముగాను గూడ నెవడు తెలిసికొనుచున్నాడో వాడు వేత్త.

23. వృత్తేరభావేతుసతో నానాభావోనసిధ్యతి।
సత్తాశక్త్యతిరిక్తాచే ద్వృత్తేరేవసముద్భవః॥

వృత్తియొక్క లేమియందు సత్తుకు నానాత్వము (అనేక విధములుగ నుండుట) సిద్ధించదు. సత్తు శక్తిని యతిక్రమించినట్టయిన (వృత్తికి) వ్యాపారమున కుత్పత్తియె గలుగదు.

24. యదికాలేనభపితా జగతఃప్రళయోమహాన్।
అభేదేనస్వరూపేఽయం వ్యాపారోలీనవద్భవేత్॥

కాలక్రమము ననుసరించి జగమునకు గొప్ప ప్రళయము గలిగినా వ్యాపారము ఆత్మయందు భేదములేక లయించినదివలె నుండును.

25. సర్వోపివ్యవహారోయం నభవేచ్ఛక్తిమంతరా।
నసృష్టిర్నాపివిజ్ఞానం యదేత త్త్రిపుటీమయం॥

శక్తిని విడచి ఈ సర్వమగు వ్యవహారమున్ను గలుగదు. సృష్టియు గలుగదు. ఏ యీ జ్ఞానము ముప్పిరిగొనియున్నదో యట్టి జ్ఞానమును గలుగదు.

26. స్వరూపమాశ్రయత్వేన వ్యాపారస్సర్గకర్మణా।
నామభ్యాముచ్యతేద్వాభ్యాం శక్తిరేకాపరాత్పరా॥

పరాత్పరమైనశక్తి ఆశ్రయముగానుండి స్వరూపమనియు సృష్టి చేయుచు వ్యాపారమనియు రెండుపేళ్లతో వ్యవహరింపబడుచున్నది.

27. లక్షణంచలనంయేషాం శక్తేస్తేషాంతదాశ్రయః।
యత్కించిత్పరమంవస్తు వక్తవ్యంస్యాన్నరర్షభ॥

ఎవరికి శక్తియొక్క లక్షణము చలనముగ నున్నదో వారికి యీ చలనశక్తికి ఆశ్రయమై యేదేని యొక విలక్షణమగు వస్తువున్నదని యీ పురుషశ్రేష్ఠుఁడా! చెప్పదగినదిగ యున్నది.

28. తదేకంపరమంవస్తు శక్తిమేకేప్రచక్షతే।
స్వరూపంకేపివిద్వాంసో బ్రహ్మన్యేపురుషంపరే॥

ఆయుత్తమమగు యొకవస్తువును కొందఱు శక్తిగఁ జెప్పుచున్నారు; కొందఱు ఆత్మరూపమని వచింపుచున్నారు; కొందఱు విద్వాంసులు బ్రహ్మమనియు, మఱికొందఱు పురుషుఁడనియు వచింపుచున్నారు.

29. వత్ససత్యంద్విధాగమ్యం లక్షణేనచవస్తుతః।
లక్షణేనోచ్యతేసత్యం వస్తుతస్త్వనుభూయతే॥

ఓ తండ్రీ! లక్షణముచేతను వస్తురూపముచేతను రెండువిధములుగ సత్యము బొందదగినదిగ నున్నది. సత్యమును లక్షణము చే జెప్పుచున్నారు; వస్తురూపముగ యనుభవింపుచున్నారు.

30. తస్మాత్స్వరూపవిజ్ఞానం వ్యాపారేణచవస్తుతః।
తాటస్థ్యేనచసాక్షాచ్చ ద్వివిధంసంప్రచక్షతే॥

అందువలన స్వరూప విజ్ఞానమును (ఆత్మరూపము కన్గొనుటను) వ్యాపారముచేతను వస్తురూపముచేతను, అనగా తటస్థభావముచే, ప్రత్యక్ష భావముచే, రెండువిధములుగఁ జెప్పుచున్నారు. ఆత్మయొక్క వ్యాపారమును తటస్థభావము చేతను, ఆత్మయొక్క వస్తురూపమును ప్రత్యక్షముగను కన్గొనవలెను.

31. స్వరూపమాశ్రయంప్రాహు ర్వ్యాపారంతాతలక్షణం।
వృత్త్యావిజ్ఞాయతన్మూల మాశ్రయేప్రతితిష్ఠతి॥

స్వరూపమును ఆశ్రయముగ వ్యాపారమును లక్షణముగ ఓ తండ్రీ! చెప్పుచున్నారు. వ్యాపారముచే దానియొక్క మూలము నాశ్రయముగ తెలిసికొని ఆశ్రయమగు ఆత్మయందు నిలకడఁ జెందుచున్నారు.

32. స్వరూపంలక్షణోపేతం లక్షణంచస్వరూపవత్ ।
తాదాత్మ్యేనైవసంబంధ స్త్వనయోస్సంప్రకీర్తితః॥

స్వరూపము లక్షణముతో గూడినది. లక్షణమున్ను స్వరూపము గలది. ఈ రెంటికిని తాదాత్మ్యసంబంధమున్నది.

33. తటస్థలక్షణేనైవం వ్యాపారాఖ్యేనమారిష।
యతోలక్ష్యంస్వరూపంస్యా న్నిత్యవ్యాపారవత్తతః॥

ఓయీ! వ్యాపారమను పేరుగల తటస్థలక్షణముచే ఆత్మనిరూపింపబడినదగుటచేత యాత్మకు వ్యాపారము నిత్యమని యొప్పుకొనక తప్పదు.

34. వ్యాపారోవస్తునోనాస్య ద్యదిపశ్యసితత్వతః।
ఇదంతుభేదవిజ్ఞానం సర్వంకాల్పనికంమతం॥

వ్యాపారము వస్తువుకంటె నితరముగాదు. తత్వముచే దెలిసికొనిన వాఁడవైతివా ఈ భేదజ్ఞానమంతయు కల్పనచేఁ గలిగినదని తోఁచును.

౩౫. శక్త్యుల్లాసాహ్వయాసేయం సృష్టిస్స్యాదీశకల్పనా।
కల్పనేయమతీతాచే త్స్వరూపమవశిష్యతే॥

శక్తియొక్క ప్రకాశమను పేరుగల ఆ యీ సృష్టి ఈశ్వరుని యొక్క కార్యముగనుండును. ఆ యీ కార్యమును దాటిన ఆత్మరూపము మిగులుచున్నది.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
శక్తివిచారో నామ ద్వాదశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీ రమణశిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున శక్తివిచారమను పండ్రెండవ అధ్యాయము.

---

## త్రయోదశోఽధ్యాయః.

### సన్యాసే స్త్రీపురుషయో స్తుల్యాధికార నిరూపణం.

---

1. అత్రీణామన్వయజ్యోత్స్నా వసిష్ఠానాంకులస్నుషా।
మహాదేవస్యజననీ ధీరస్యబ్రహ్మవేదినః॥
2. ప్రతిమానంపురంధ్రీణాం లోకసేవావ్రతేస్థితా।
బిభ్రాణామహతీంవిద్యాం బ్రహ్మాదివిబుధస్తుతాం॥
3. దక్షిణేవింధ్యతశ్శక్తే స్తారిణ్యాఆదిమాగురుః।
తపస్స్విభీమేదయితా విశాలాక్షీయశస్వినీ॥
4. ప్రశ్నద్వయేన రమణా హ్వాయంవిశ్వహితంమునిం।
అభ్యగచ్ఛదదుష్టాంగీ నిక్షిప్తైనముఖేమమ॥

## పదుమూడవ అధ్యాయము.

ఆత్రేయుల వంశమునకు వెన్నెలయు, వాసిష్ఠకులమునకు కోడలును, ధీరుఁడగు బ్రహ్మవేత్త యయిన మహాదేవునికి తల్లియు, పతివ్రతలలో శ్రేష్ఠురాలును, లోకసేవ యను వ్రతమున దీక్షగలదియు, విబుధులచే స్తుతింపబడు బ్రహ్మదియనగా కాది (కకారాది) పంచదశీ మహావిద్యను ధరింపుచున్నదియు, వింధ్యాద్దక్షిణదేశమునందు తారిణీశక్తి మహావిద్యకు ఆదిమగురువుగ ప్రసిద్ధురాలును తపస్సఖియగు నా భార్య విశాలాక్షి లోకహితుఁడగు శ్రీరమణఋషిని రెండు ప్రశ్నలను నాద్వారా యడిగించెను.

5. ఆత్మస్థితానాంనారీణా మస్తిచేత్ప్రతిబంధకం।
గృహత్యాగేనహంసీత్వం కిముస్యాత్ శాస్త్రసమ్మతం॥

ఆత్మయందు నిలకడఁజెందిన స్త్రీలకు ప్రతిబంధక మున్నయెడల ఇల్లు విడచి పరమహంసినిలుగ యుండుట శాస్త్రసమ్మతమగునా ?

6. జీవన్త్యాఏవముక్తాయా దేహపాతోఽభవేద్యది।
దహనంవాసమాధిర్వా కార్యంయుక్తమనంతరం॥

జీవన్ముక్తురాలికి దేహపతనము సంభవించిన యనంతరము దహనమొనర్చవలయునా సమాధి నాచరించవలయునా, యుక్తమెద్ది?

7. ప్రశ్నద్వయమిదంశ్రుత్వా భగవాన్ ఋషిసత్తమః।
అవోచన్నిర్ణయంతత్ర సర్వశాస్త్రార్థతత్త్వవిత్॥

ఈ రెండు ప్రశ్నలు విని సర్వ శాస్త్రార్థముల నిజముఁ దెలిసిన వాఁడును భగవంతుఁడునగు ఋషిశ్రేష్ఠుఁడు అందలి నిర్ణయముఁ దెలిపెను.

8. స్వరూపేవర్తమానానాం పక్వానాంయోషితామపి।
నివృత్తత్వాన్నిషేధస్య హంసీత్వంనైవదుష్యతి॥

స్త్రీలయినను పరిపాకముఁ జెందినవారై ఆత్మరూపమున నిలకడఁ జెందినవారికి నిషేధములేనందున హంసినిలుగ నుండుట తప్పుగాదు.

9. ముక్తత్వస్యావిశిష్టత్వాత్ బోధస్య చ వధూరపి।
జీవన్ముక్తా న దాహ్యా స్యాత్తద్దేహో హి సురాలయః॥

ముక్తియు జ్ఞానమును స్త్రీపురుషులకు తుల్యమగుటచేత స్త్రీయైనను జీవన్ముక్తురాలిని దహింపదగదు. (ఏలన) ఆమె దేహము దేవాలయముగ నున్నది.

10. యే దోషా దేహదహనే పుంసో ముక్తస్య సంస్మృతాః।
ముక్తాయాస్సంతి తే సర్వే దేహదాహే చ యోషితః॥

ముక్తుఁడగు పురుషునియొక్క దేహదహనమున యెన్ని దోషములున్నవో, ముక్తురాలగు స్త్రీయొక్క దేహమును దహనమొనర్చినను అన్ని దోషములున్నవి.

11. ఏకవింశేహ్ని గీతోఽభూ దయమర్థో మనీషిణా।
అధికృత్య జ్ఞానవతీం రమణేన మహర్షిణా॥

ఇరువదియొకటవదినమున నీ యర్థమును వేత్తయగు రమణమహర్షి జ్ఞానవతినిగుఱించి ఉపన్యసించెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సన్న్యాసే స్త్రీపురుషయోస్తుల్యాధికార నిరూపణం
నామ త్రయోదశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు శ్రీ
రమణశిష్యుండును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన గ్రంథ
మున సన్న్యాసే స్త్రీపురుషయోస్తుల్యాధికార నిరూపణ
మను పదుమూడవ అధ్యాయము.

## చతుర్దశోధ్యాయః.

### జీవన్ముక్తివిచారః.

1. నిశాయామేకవింశేహ్ని భారద్వాజోవిదాంవరః।
ప్రాజ్ఞశ్శివకులోపాధి ర్వైదర్భోవదతాంవరః॥

### పదునాలుగవ అధ్యాయము.

ఇరువదియొకటవ దినమున రాత్రియందు వేత్తలలో శ్రేష్ఠుఁడును విద్వాంసుఁడును చక్కగ మాటలాడువాఁడును శివకులమను యుపాధిగలవాఁడును అగు భారద్వాజవైదర్భుఁడు

2. జీవన్ముక్తింసముద్దిశ్య మహర్షింపరిపృష్టవాన్।
అథసర్వేషుశృణ్వత్సు మహర్షి ర్వాక్యమబ్రవీత్॥

జీవన్ముక్తినిగుఱించి మహర్షిని యడిగెను. పిమ్మట యందఱు వినుచుండగ మహర్షి బదులుఁ జెప్పెను.

3. శాస్త్రీయైర్లౌకికై శ్చాపి ప్రత్యయైరవిచాలితా।
స్వరూపేసుదృఢానిష్ఠా జీవన్ముక్తిరుదాహృతా॥

శాస్త్రసంబంధములగు లోకసంబంధములగు వాసనలచేఁ జలింపని మిగుల దృఢమగు యాత్మరూపమందలి నిలకడయె జీవన్ముక్తియని చెప్పఁబడుచున్నది.

4. ముక్తిరేకవిధైవస్యాత్ ప్రజ్ఞానస్యావిశేషతః।
శరీరస్థంముక్తబంధం జీవన్ముక్తంప్రచక్షతే॥

గొప్ప జ్ఞానముఁ గలవానికి సామాన్యముగ ముక్తి యొక విధముగనే యుండును. శరీరమందున్నవాఁడైనను, బంధమునుండి తొలగినవానిని జీవన్ముక్తునిగఁ జెప్పుచున్నారు.

5. బ్రహ్మలోకగతో ముక్తః శ్రూయతేనిగమేషుయః।
అనుభూతౌ నభేదోఽస్తి జీవన్ముక్తస్యతస్యచ॥

ఎవనిని బ్రహ్మలోకముఁజేరి ముక్తిఁజెందినవానినిగ శాస్త్రములు జెప్పుచున్నవో, జీవన్ముక్తునికిని వానికిని యాత్మానుభవంబున భేదంబులేదు.

6. ప్రాణాస్సమవలీయంతే యస్యాత్రైవమహాత్మనః।
తస్యాప్యనుభవో విద్వన్నేతయోరుభయోరివ॥

ఇచ్చటనే ఏ మహాత్మునియొక్క ప్రాణములు యాత్మయందు లీనమగుచున్నవో వానియొక్క ముక్త్యనుభవమును వీరిద్దరియొక్క యనుభవమువలె నున్నది.

7. సామ్యాత్స్వరూపనిష్ఠాయాః బంధహానేశ్చసామ్యతః।
ముక్తిరేకవిధైవస్యాత్ భేదస్తుపరబుద్ధిగః॥

ఆత్మరూపమందలి నిలకడ సమమగుటవలన బంధమునుండి తొలగుటయు సమానమైనదగుటవలన ముక్తియొక్క విధముగలదిగనే యుండును. ఇందలి భేదము పరబుద్ధికిమాత్రము తోచునదిగా నున్నది.

8. ముక్తోభవతిజీవన్యో మహాత్మాత్మనిసంస్థితః।
ప్రాణాస్సమవలీయంతే తస్యైవాత్రనరర్షభ॥

పురుషశ్రేష్ఠుఁడా! ఆత్మస్థితుఁడైన యే మహాత్ముఁడు దేహముండగానే ముక్తుఁడగుచున్నాడో వానికిమాత్ర మీలోకముననే ప్రాణములాత్మయందు లయము నొందుచున్నవి.

9. జీవన్ముక్తస్యకాలేన తపసః పరిపాకతః।
స్పర్శాభావోపిసిద్ధస్స్యాత్ రూపేసత్యపికుత్రచిత్॥

కాలక్రమముగ తపస్సుయొక్క పరిపాకముచే రూపమున్నను జీవన్ముక్తునికి తాకుడుయొక్క లేమియు సిద్ధించును.

10. భూయశ్చ పరిపాకేన రూపాభావోఽపిసిద్ధ్యతి।
కేవలం చిన్మయోభూత్వా ససిద్ధోఽవిహరిష్యతి॥

మఱలను (పిమ్మటను) ఆత్మానుభవరూప తపఃపరిపాకముచే రూపముయొక్క లేమియును సిద్ధింపుచున్నది. అట్టి సిద్ధుఁడు కేవలము జ్ఞానరూపుఁడై విహరింపగలడు.

11. శరీరసంశ్రయంసిద్ధి ద్వయమేతన్నరోత్తమ।
అల్పేనాపిచకాలేన దేవతానుగ్రహాద్భవేత్॥

దేవతానుగ్రహమువలన శరీరము నాశ్రయించిన ఈ రెండు సిద్ధులు పురుషశ్రేష్ఠుఁడా! అల్పకాలముననే గలుగును.

12. భేదమేతం పురస్కృత్య తారతమ్యంనసంపది।
దేహవానశరీరోవా ముక్తఆత్మనిసంస్థితః॥

ఈ భేదముననుసరించి ఆత్మానుభవసంపదయందు హెచ్చుతక్కువలు గలుగవు; దేహముగలవాఁడైనను లేనివాఁడైనను ఆత్మయందు నిలకడఁ జెందినవాఁడు ముక్తుఁడుగ నున్నాడు.

13. నాడీద్వారార్చిరాద్యేన మార్గేణోర్ధ్వగతిర్నరః।
తత్రోత్పన్నేనబోధేన సద్యోముక్తో భవిష్యతి॥

సుషుమ్నానాడినుండి యర్చిరాది మార్గమున యూర్ధ్వగతిగల వాఁడైన పురుషుఁడు అచ్చట గలిగిన జ్ఞానముచే యప్పుడె ముక్తిఁజెందినవాఁడు గాగలడు.

14. ఉపాసకస్యసుతరాం పక్వచిత్తస్య యోగినః।
ఈశ్వరానుగ్రహాత్ప్రోక్తా నాడీద్వారోత్తమాగతిః॥

ఉపాసకుఁడును మిగులఁ బరిపాకము నొందిన చిత్తముగలవాఁడునైన యోగికీశ్వరానుగ్రహముచే సుషుమ్నానాడిమూలకముగ యుత్తమగతి లభింపుచున్నది.

15. సర్వేషు కామచారోఽస్య లోకేషు పరికీర్తితః।
ఇచ్ఛయానేకదేహానాం గ్రహణంచాప్యనుగ్రహః॥

వీనికి సర్వలోకములయందు ఇష్టమువచ్చినటుల సంచరించుటయు, కోరికననుసరించి దేహములను గ్రహించుశక్తియు లోకానుగ్రహశక్తియు గలుగును.

16. కైలాసం కేపిముక్తానాం లోకమాహుర్మనీషిణః।
ఏకేవదంతి వైకుంఠం పరేత్వాదిత్యమండలం॥

విద్వాంసులు ముక్తులు వసించులోకమును కైలాసమని కొందఱు, వైకుంఠమని మఱికొందఱు, మఱికొందఱు సూర్యమండలమనియుఁ జెప్పుచున్నారు.

17. ముక్తలోకాశ్చ తేసర్వే విద్వన్ భూమ్యాది లోకవత్।
చిత్రవైభవయాశక్త్యా స్వరూపే పరికల్పితాః॥

ఓయీ విద్వాంసుడా! భూలోకము మున్నగులోకములవలె యీ ముక్తలోకము లన్నియు ఆత్మయొక్క యాశ్చర్యమైనదియు చిత్రమైనదియునగు వైభవముగల శక్తిచే నాత్మరూపమునందే కల్పింపఁబడినవి.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జీవన్ముక్తి విచారోనామ చతుర్దశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు శ్రీ రమణ శిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన గ్రంథమున జీవన్ముక్తి విచారమను పదునాలుగవ అధ్యాయము.

# పంచదశోఽధ్యాయః.

## శ్రవణ మనన నిదిధ్యాసన నిరూపణం.

1. శ్రవణంనామకింనాథ మననం నామకింమతం।
కింవా మునికులశ్రేష్ఠ నిదిధ్యాసనముచ్యతే॥

### పదునైదవ అధ్యాయము.

ఓ ప్రభో! శ్రవణమన నేమి? మననమనిన యభిప్రాయమేమి? మునులగుంపులో శ్రేష్ఠుఁడా! నిదిధ్యాసనమన నేమని చెప్పబడుచున్నది?

2. ఇత్యేవం భగవాన్పృష్టో మయాబ్రహ్మవిదాంవరః।
ద్వావింశేదివసేప్రాత రబ్రవీచ్ఛిష్యసంసది॥

ఇవ్విధమున నేనడుగగ నా బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడగు భగవంతుడైన రమణఋషి ఇరువది రెండవదినమున శిష్యులయొక్క సభయం దివ్విధముగఁ జెప్పెను.

3. వేదశీర్షసవాక్యానా మర్థవ్యాఖ్యాసపూర్వకం।
ఆచార్యాచ్ఛ్రవణం కేచి చ్ఛ్రవణం పరిచక్షతే॥

అర్థము వెల్లడియగునటుల వేదాంతవాక్యముల నాచార్యునివలన వినుటను శ్రవణమని కొందఱు జెప్పెదరు.

4. అపరేశ్రవణంప్రాహు రాచార్యాద్విదితాత్మనః।
గిరాంభాషామయీనాంచ స్వరూపంబోధయంతియాః॥

మఱికొందఱు ఆత్మరూపమునుఁ దెలుపునవియు తమయొక్క భాషలలో జేరినవియగు పాటలను కూడ ఆత్మను దెలిసిన యాచార్యునివలన వినుటను శ్రవణమని చెప్పుచున్నారు.

5. శ్రుత్వా వేదాంతవాక్యాని నిజవాక్యానివాగురోః।
జన్మాంతరీయ పుణ్యేన జ్ఞాత్వావోభయమంతరా॥

గురువువలన వేదాంతవాక్యములను, స్వంతవాక్యములనుగాని విని పూర్వజన్మ పుణ్యముచే ఉభయము వినా తెలిసికొనిగాని,

6. అహంప్రత్యయమూలంత్వం శరీరాద్యైలక్షణః।
ఇతీదం శ్రవణంచిత్తాచ్ఛ్రవణం వస్తుతోభవేత్॥

"నేను" అనువృత్తికి మూలమగు వాఁడవు నీవు శరీరము మున్నగు వానికంటె విలక్షణుఁడవు యను చిత్తవృత్తినుంచి గలిగిన యీ శ్రవణమే శ్రవణమగును.

7. వదంతి మననం కేచిత్ శాస్త్రార్థస్య విచారణం।
వస్తుతో మననంతాత స్వరూపస్యవిచారణం॥

కొందఱు శాస్త్రార్థమును విచారించుట మననమని చెప్పుచున్నారు. ఓ తండ్రీ! నిజముగ ఆత్మరూపమును విచారించుటయే మననము.

8. విపర్యాసేనరహితం సంశయేనచమానద।
కైశ్చిద్బ్రహ్మాత్మవిజ్ఞానం నిదిధ్యాసనముచ్యతే॥

ఓయీ గౌరవశాలీ! వైపరీత్యములేనిదై సంశయమునుండి తొలగినదియు నగు బ్రహ్మమే ఆత్మస్వరూపమను విజ్ఞానమును కొందఱు నిదిధ్యాసనమనుచున్నారు.

9. విపర్యాసేనరహితం సంశయేనచయద్యపి।
శాస్త్రీయమైక్య విజ్ఞానం కేవలం నానుభూతయే॥

విపరీతభావమునుండి తొలగినదియు సంశయము లేనిదియునైనను కేవలము శాస్త్రముచే గలిగిన జీవేశ్వరైక్యజ్ఞానము అనుభవమునకురాదు.

10. సంశయశ్చవిపర్యాసః నివార్యేతే ఉభావపి।
అనుభూత్యైవ వాసిష్ఠ నశాస్త్ర శతైరపి॥

సంశయమున్ను విపరీత భావనయున్ను రెండును, ఓయీ వాసిష్ఠుడా! అనుభవముచేతనే బోగొట్టబడుచున్నవి. నూఱు శాస్త్రములచేనైనను బోలగవు.

11. శాస్త్రం శ్రద్ధావతో హంతి సంశయంచవిపర్యయం।
శ్రద్ధాయాః కించిదూనత్వే పునరభ్యుదయ స్తయోః॥

శ్రద్ధగలవానికి శాస్త్రమును గుఱించి వేఱుగు సంశయమును విపరీత భావనయును గలుగవు; గాని ఆ శ్రద్ధ కొంచెము తగ్గినయెడల సంశయము విపరీత భావనయు మఱల కలుగును.

12. మూలచ్ఛేద స్తువాసిష్ఠ స్వరూపానుభవేతయోః।
స్వరూపే సంస్థితి స్తస్మాత్ నిదిధ్యాసనముచ్యతే॥

ఓయీ వాసిష్ఠుఁడా! ఆత్మరూపానుభవమునందే ఆసంశయ విపర్యాసములయొక్క వేరుకు నాశము కలుగును. అందుచే నాత్మ రూపమున నిలుచుటనిదిధ్యాసనమని చెప్పఁబడుచున్నది.

13. బహిస్సంచరతస్తాత స్వరూపేసంస్థితింవినా।
అపరోక్షో భవేద్బోధః నశాస్త్రశతచర్చయా॥

ఆత్మరూపమున నిలకడఁజెందక వెలుపల మెలగుచున్నవానికి ఓయీ తండ్రీ! నూఱు శాస్త్రములఁ జర్చించినను ప్రత్యక్షజ్ఞానము గలుగదు.

14. స్వరూపసంస్థితిస్స్యాచ్చేత్ సహజాకుండినర్షభ!
సాముక్తిస్సాపరానిష్ఠా ససాక్షాత్కారఈరితః॥

ఓయి కుండిన శ్రేష్ఠుఁడా! సహజమై ఆత్మరూపమున నిలకడ గలిగినట్లాయెనా యదియె ముక్తి; అదియె నిలకడ; అదియె సాక్షాత్కార మని చెప్పఁబడుచున్నది.

ఇతి శ్రీ రమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
శ్రవణమనన నిదిధ్యాసననిరూపణంనామ
పంచదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణ శిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున శ్రవణమనననిదిధ్యాసన
నిరూపణమను పదునైదవ అధ్యాయము.

---

## షోడశోధ్యాయః.

## భ క్తి వి చా రః.

---

1. అథభక్తింసముద్దిశ్య పృష్టఃపురుషసత్తమః।
అభాషతమహాభాగో భగవాన్ రమణోమునిః॥

పదునాఱవ అధ్యాయము.

పిమ్మట భక్తినియుద్దేశించి యడుగబడినవాఁడై పురుషశ్రేష్ఠుఁడును గొప్ప మహిమగలవాఁడును భగవంతుడు నగు రమణఋషి పలికెను.

2. ఆత్మాప్రియస్సమస్తస్య ప్రియంనేతరదాత్మనః।
అచ్ఛిన్నాతైలధారావత్ప్రీతిఃభక్తిరుదాహృతా॥

ఆత్మ అందఱికిని యిష్టమైనది. ఆత్మకంటె ఇష్టమైనది వేఱొద్దియును లేదు. ఎడతెగనిదై తైలధారంబోలు ప్రీతియె భక్తియని చెప్పబడినది.

3. అభిన్నంస్వాత్మతః ప్రీత్యా విజానాతీశ్వరంకవిః।
జానన్నప్యపరోఽభిన్నం లీనఆత్మనితిష్ఠతి॥

విద్వాంసుడీశ్వరుని తన యాత్మకంటె వేఱుగ యుండనివానినిగఁ ప్రీతిచేఁ దెలిసికొనుచున్నాడు. మఱియొకడు భేదముఁ జెందినవానినిగఁ దెలిసికొనుచున్నవాఁడైనను ఈశ్వరభక్తిచేఁ ఆత్మయందు లీనుఁడుగ నున్నాడు.

4. వహంతీ తైలధారావ ద్యాప్రీతిఃపరమేశ్వరే।
అనిచ్ఛతోఽపిసాబుద్ధిం స్వరూపంనయతిధ్రువం॥

ఏ ప్రీతి పరమేశ్వరునియందు తైలధారవలె ప్రవహింపుచున్నదో యా ప్రీతి కోరనివానియొక్క బుద్ధినికూడ యాత్మరూపమును నిజముగ పొందింపుచున్నది.

5. పరిచ్ఛిన్నంయదాత్మానం స్వల్పజ్ఞంచాపిమన్యతే।
భక్తోఽవిషయ*రూపేణ తదాక్లేశనివృత్తయే॥

భక్తుఁడాత్మను స్వల్పజ్ఞునిగాను పరిచ్ఛిన్నునిగాను ఎప్పుడు తలచుచున్నాడో అప్పుడు క్లేశముల నివృత్తికొఱకు లక్ష్యరూపముగా— (ఉత్తరశ్లోకముతో నన్వయము.)

6. వ్యాపకంపరమంవస్తు భజతేదేవతాధియా।
భజంశ్చదేవతాబుద్ధ్యా తదేవాంతేసమశ్నుతే॥

సర్వప్రపంచమును వ్యాపించినదగు ఉత్తమవస్తువును దేవతాబుద్ధిచే సేవింపుచున్నాడు. దేవతయను బుద్ధిచే సేవించుచున్నవాడై కడపట ఆ వస్తువునే బొందుచున్నాడు.

7. దేవతాయానరశ్రేష్ఠ నామరూపప్రకల్పనాత్।
తాభ్యాంతునామరూపాభ్యాం నామరూపేవిజేష్యతి॥

ఓ పురుషశ్రేష్ఠుఁడా! దేవతకు నామరూపములను గల్పించుట

---

* విషయి అని పాఠాంతరము.

వలన యీ నామరూపములచేతనే ప్రాపంచిక నామరూపములను జయింపగలడు.

8. భక్త్యాతుపరిపూర్ణాయా మలంశ్రవణమేకదా।
జ్ఞానాయపరిపూర్ణాయ తదాభక్తిఃప్రకల్పతే॥

భక్తిపరిపూర్ణమగుచుండగా వినికిడి యొకసారియె చాలును. పరిపూర్ణజ్ఞానమునకై భక్తి అప్పుడు సాధనమగుచున్నది.

9. ధారావ్యపేతాయాభక్తి స్సావిచ్ఛిన్నేతికీర్త్యతే।
భక్తేఃపరస్యాస్సాహేతు ర్భవతీతివినిర్ణయః॥

ఏ భక్తి ధారలేనిదో యది విచ్ఛిన్న భక్తియని చెప్పబడుచున్నది. విచ్ఛిన్నభక్తి పూర్ణభక్తికి కారణమగును.

10. కామాయభక్తింకుర్వాణః కామంప్రాప్యాప్యనిర్వృతః।
శాశ్వతాయసుఖాయాంతే భజతేపునరీశ్వరం॥

కోరికకై భక్తి నభ్యసించిన వాఁడై కోరికను బొందియు తృప్తి బొందనివాఁడై కడపట శాశ్వతసుఖము నొందుటకు మఱల నీశ్వరుని సేవించుచున్నాఁడు.

11. భక్తిఃకామసమేతాపి కామాప్తౌననివర్తతే।
శ్రద్ధావృద్ధాపరేపుంసి భూయఏవాభివర్ధతే॥

భక్తి కోరికలతో గూడినదైనను కోరికలు సిద్ధించినవెనుక మఱలదు. పరమపురుషునియందు వృద్ధిఁజెందిన శ్రద్ధ యప్పుడు మఱల వృద్ధిఁజెందును.

12. వర్ధమానాచసాభక్తిః కాలేపూర్ణాభవిష్యతి।
పూర్ణయాపరయాభక్త్యా జ్ఞానేనేవభవంతరేత్॥

ఆ భక్తి వృద్ధిఁజెందుచున్నదై సమయమున నిండినదిగఁ గాగలదు. నిండినదగు ఉత్తమమైన భక్తిచేత జ్ఞానముచేతవలె సంసారమును పురుషుఁడు దాటును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
భక్తివిచారోనామ షోడశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీ రమణగీతయందు
శ్రీ రమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున భక్తివిచారమను పదునాఱవ అధ్యాయము.

---

## సప్తదశోధ్యాయః.

### జ్ఞానప్రాప్తివిచారః.

1. పంచవింశేతుదివసే వైదర్భోవిదుషాంవరః।
ప్రశ్రయావనతోభూత్వా మునింభూయోపిపృష్టవాన్॥

పదునేడవ అధ్యాయము

ఇరువదియైదవదినమున విద్వచ్ఛ్రేష్ఠుఁడగు వైదర్భుఁడు అడఁకువచే వంగినవాఁడై మునిని తిరుగ ప్రశ్నించెను.

వైదర్భ ఉవాచ.

2. క్రమేణాయాతికింజ్ఞానం కించిత్కించిద్దినేదినే।
ఏకస్మిన్నేవకాలే కిం పూర్ణమాభాతిభానువత్॥

వైదర్భుని వాక్యము.

ప్రతిదినమున కొంచెము కొంచెము క్రమముగ జ్ఞానము కలుగుచున్నదా, లేక యొకే సమయమున నిండినదై సూర్యునివలె వెలుగుచున్నదా?

భగవానువాచ.

3. క్రమేణాయాతినజ్ఞానం కించిత్కించిద్దినేదినే।
అభ్యాసపరిపాకేన భాసతేపూర్ణమేకదా॥

భగవంతుని వాక్యము.

ప్రతిదినమున క్రమముగ జ్ఞానము కొంచెము కొంచెముగఁ గలుగదు. అది అభ్యాసముయొక్క పరిపాకముచే పూర్ణమై యొకప్పుడే ప్రకాశింపుచున్నది.

వైదర్భ ఉవాచ.

4. అభ్యాసకాలేభగవన్ వృత్తిరంతర్బహిస్తథా।
యాతాయాతం ప్రకుర్వాణా యాతేకింజ్ఞానముచ్యతే॥

వైదర్భుని వాక్యము.

ఓ భగవంతుఁడా! వ్యాపారము (ఆత్మవృత్తి) యభ్యాసకాలమున లోపలికి బయటికి బోవుచు వచ్చుచునున్నది; ఈ యాతాయాతముగ నుండువృత్తి జ్ఞానమని చెప్పబడునా?

భగవానువాచ.

5. అంతర్యాతామతిర్విద్వన్ బహిరాయాతిచేత్పునః।
అభ్యాసమేవతామాహుః జ్ఞానంహ్యనుభవోచ్యుతః॥

భగవంతుని వాక్యము.

ఓ విద్వాంసుఁడా! లోపలప్రవేశించిన బుద్ధి మఱల వెలుపల వచ్చుచున్న దాయెనా దాని నభ్యాసముగనే జెప్పుదురు. జాఱని యనుభవమే జ్ఞానమనిఁ జెప్పబడుచున్నది.

వైదర్భ ఉవాచ.

6. జ్ఞానస్యమునిశార్దూల భూమికాః కాశ్చిదీరితాః।
శాస్త్రేషువిదుషాంశ్రేష్ఠైః కథంతాసాంసమన్వయః॥

వైదర్భుని వాక్యము.

ఓ. మునిశ్రేష్ఠుఁడా! విద్వచ్ఛ్రేష్ఠులు శాస్త్రములయందు జ్ఞానమునకుఁ గొన్ని తారతమ్యములను జెప్పిరి. వానియొక్క చేరిక (సమన్వయము) ఎటుల?

భగవానువాచ.

7. శాస్త్రోక్తాభూమికాస్సర్వాః భవంతిపరబుద్ధిగాః।
ముక్తిభేదాఇవప్రాజ్ఞ జ్ఞానమేకంప్రజానతాం॥

భగవంతుని వాక్యము.

ముక్తిభేదములవలనే శాస్త్రమునందు జెప్పిన జ్ఞానముయొక్క తారతమ్యములు పరబుద్ధికిమాత్రము గోచరించును. వస్తుతః జ్ఞానుల జ్ఞానమొక్కటియే.

8. చర్యాందేహేంద్రియాదీనాం వీక్ష్యారబ్ధానుసారిణీం।
కల్పయంతిపరేభూమీస్తారతమ్యంనవస్తుతః॥

ప్రారబ్ధమననుసరించినది అయిన దేహము ఇంద్రియము మున్నగు వానియొక్క నడవడినిజూచి, ఇతరులు జ్ఞానమునకు భేదములను ఏర్పఱచుచున్నారు. వస్తురూపమున నిజముగ జ్ఞానమునకు హెచ్చుతక్కువలులేవు.

వైదర్భ ఉవాచ.

9. ప్రజ్ఞానమేకదాసిద్ధం సర్వాజ్ఞాననిబర్హణం।
తిరోధత్తేకిమజ్ఞానాత్సంగాదంకురితాత్పునః॥

వైదర్భుని వాక్యము.

సకలములగు అజ్ఞానములఁ బోగొట్టునదియైన గొప్ప జ్ఞానము ఒకప్పుడు కలిగినదై సంగముచేఁ గలిగిన యజ్ఞానముచే మఱల మఱుగగుచున్నదా?

భగావానువాచ.

10. అజ్ఞానస్యప్రతిద్వంద్వి నపరాభూయతేపునః
ప్రజ్ఞానమేకదాసిద్ధం భరద్వాజకులోద్భవ॥

భగవంతుని వాక్యము.

ఓ భారద్వాజుఁడా! అజ్ఞానమును యణగద్రొక్కినదై యొకప్పుడు గలిగిన జ్ఞానము మఱలఁదిరస్కరింపఁబడదు. (అనగా తొలగదు).

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
జ్ఞానప్రాప్తి విచారోనామ సప్తదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
శ్రీరమణశిష్యుఁడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున జ్ఞానప్రాప్తివిచారమను
పదునేడవ అధ్యాయము.

---

## అష్టాదశోధ్యాయః.

### సిద్ధమహిమానుకీర్తనం.

1. వరపరాశరగోత్రసముద్భవం, వసుమతీసురసంఘయశస్కరం
విమలసుందరపండితనందనం, కమలపత్రవిశాలవిలోచనం॥

## పదునెనిమిదవ అధ్యాయము

శ్రేష్ఠమగు పరాశరగోత్రమందుద్భవించిన వాఁడును, బ్రాహ్మణ సంఘమునకు కీర్తిఁదెచ్చినవాఁడును, నిర్మలుఁడైన సుందరపండితుని కొమారుఁడును, తామర రేకులవలె విశాలములగు కన్నులుగలవాఁడును,

2. అరుణశైలగతాశ్రమవాసినం
పరమహంసమనంజనమచ్యుతం।
కరుణయాదధతంవ్యవహారితాం
సతతమాత్మనిసంస్థితమక్షరే॥

అరుణశైలమందలి యాశ్రమమున వసించువాఁడును, పరమహంసుఁడును, నిష్కళంకుఁడును నిష్ఠనుండి జాఱనివాఁడును, దయచే మౌనము వదలి మాటలాడు వాఁడును, ఎప్పుడు నాశరహితమగు యాత్మయందెల్లప్పుడు నిలకడఁ జెందిన వాఁడును;

3. అఖిలసంశయవారణ భాషణం
భ్రమమదద్విరదాంకుశవీక్షణం।
అవిరతంపరసౌఖ్యధృతోద్యమం
నిజతనూవిషయేష్వలసాలసం॥

సకల సంశయములఁ దొలఁగఁద్రోయు మాటలు గలవాఁడును, భ్రమయను మదగజమునకు అంకుశముబోలు చూపుగలవాఁడును, ఎప్పుడును ఇతరుల సుఖమునకు ప్రయత్న మొనర్చువాఁడును, తనయొక్క శరీరవిషయములందు మిగుల యలసుఁడును;

4. పరిణతామ్రఫలప్రభవిగ్రహం
చలతరేంద్రియనిగ్రహసగ్రహం।
అమృతచిద్ఘనవల్లిపరిగ్రహం
మితవచోరచితాగమసంగ్రహం॥

పండినమామిడిపండుయొక్క కాంతివంటి కాంతిగల శరీరముగల

వాఁడును, మిగుల చరించు ఇంద్రియములను లోబఱచుకొను శక్తిగల వాఁడును, నాశరహితమగుజ్ఞానము అను గొప్పదగు వల్లీ నాయికను స్వీక రించినవాఁడును, మితములయిన మాటలచే శాస్త్రసంగ్రహమును గల్పిం చువాఁడును;

5\. అమలదీప్తతరాత్మమరీచిభిః
నిజకరైరివపంకజబాంధవం।
పదజుషాంజడభావమనేహసా
పరిహరంతమనంతగుణాకరం॥

తనకిరణములచేత సూర్యునివలె నిర్మలములై మిగుల ప్రకాశించు ఆత్మతేజస్సులచే పదంబుల నాశ్రయించినవారియొక్క జడభావ మును కాలక్రమముగ బోగొట్టుచున్నవాఁడును, యనంతగుణంబుల కునికిపట్టగువాఁడును;

6\. మృదుతమంవచనేదృశిశీతలం
వికసితంవదనేసరసీరుహే।
మనసిశూన్యమహశ్శశిసన్నిభే
హృదిలసంతమసంగతవారుణం॥

మృదువులగు మాటలుగలవాఁడును, చల్లని చూపులు గలవాఁడును, వికసించిన ముఖపద్మము గలవాఁడును పగటిచంద్రునివలె శూన్యంబగు మానసము గలవాఁడును, ఆకాశమునందు సూర్యునివలె హృదయము నందు నిష్ఠితుండై ప్రకాశించువాఁడును;

7\. అదయమాత్మతనౌకఠినంవ్రతే
పరుషచిత్తమలంవిషయవ్రజే।
ఋషిమగోషమపేతమనోరథం
ధృతమదంఘనచిల్లహరీవశాత్॥

తనశరీరమునందభిమానములేనివాఁడును, కఠినమగు నియమము గల

వాఁడును, స్రక్చందనాది భోగములందు అపేక్షలేని చిత్తముగల వాఁడును, కోపము లేనివాఁడును, కోరికలు గోరనివాఁడును, గొప్పదగు జ్ఞానప్రవాహమున కధీనుఁడగుటచేత మైమఱచినవాఁడును ;

8. విగతమోహమలోభమభావనం
శమితమత్సరముత్సవినంసదా ।
భవమహోదధి తారణకర్మణి
ప్రతిఫలేనవినైవసదోద్యతం॥

మోహము లేనివాఁడును, లోభములేనివాఁడును, తలంపులు లేని వాఁడును, మాత్సర్యములేనివాఁడును, ఎల్లప్పుడు సంతోషము గలవాఁడును, ప్రతిఫలములేకనే యెప్పుడును భక్తులను సంసారమను సముద్రమును తరింపజేయుటయందు ప్రయత్నించువాఁడును ;

9. మాతామమేతినగరాజసుతోరుపీఠం
నాగాననేభజతియోహిపితామమేతి।
అంకంహరస్యసమవాప్యశిరస్యనేన
సంచుంబితస్యగిరిరంధ్రకృతోవిభూతిం॥

విఘ్నేశ్వరుఁడు తల్లి నాదియని పార్వతియొక్క అంకపీఠమును చేరియుండగ, తండ్రి నావాఁడు నీవు పొమ్మని యీశ్వరుని యంక మాశ్రయించిన వాఁడును, ఈశ్వరునిచే శిరస్సున ముద్దుబెట్టుకొనబడినవాఁడునగు కుమారస్వామి యొక్క అంశభూతుఁడును ;

10. వేదాదిపాకదమనోత్తరకచ్ఛపేశైః
యుక్తైర్ధరాధరసుషుప్త్యమరేశ్వరైశ్చ।
సూక్ష్మామృతాయుగమృతేనసహప్రణత్యా
సంపన్నశబ్దపటలస్యరహస్యమర్థం॥

1. వేదాది అనగా వేదమునకాదియగు ప్రణవము ఓం
2. {పాకదమన అనగా ఇంద్రబీజ ల కారము
నకు ఉత్తరము అనగా ప్రక్కనిదగు.} వ
3. కచ్ఛపేశం అనగా కూర్మబీజమగు చ
4. {ధరాధర అనగా పర్వతబీజ ద కారము
సుషుప్తిఅనగా నిద్రాబీజ భ కారము
అమరేశ్వర అనగా రుద్రబీజ ఉ కారము
ఈ మూడును కలిసినదైన} ద్భు
5. {సూక్ష్మామృతా అనగా ఏ కారముతో
గూడిన అమృతము అనగా నమృతబీజ
వ కారము (అనగా)} వే
6. ప్రణుతి, నమస్కారము నమః

అను వీనిచే నేర్పడిన శబ్దపటలమునకు అనగా మంత్రమునకు రహస్యార్థమైనవాఁడును ["ఓం వచద్భువేనమః" అను స్కందమహామంత్రముచే నుపాసింపదగినవాఁడని తాత్పర్యము].

11. దండంవినైవయతినంబతదండపాణిం
దుఃఖాబ్ధితారకమరింబతతారకస్య।
త్యక్త్వాభవంభవమహోసతతంభజంతం
హంసంతథాపిగతమానససంగరాగం॥

దండము లేని యతియయ్యు దండపాణియు (ఇది ఆశ్చర్యము), దుఃఖసముద్రమునకు తారకుఁడు (దాటించువాఁడు) అయినను తారకునికి

శత్రువును (కుమారుడు), సంసారమును వదలి యెప్పుడును ఈశ్వరుని సేవించువాఁడును (అనగా భవమును వదలియు భవుని సేవించువాఁడును), హంసయైనను మానససరోవరమున అనురాగము లేనివాఁడును, (అనగా మనస్సంబంధమగు యనురాగము లేనివాఁడును);

12. ధీరత్వసంపదిసువర్ణగిరేరనూనం
వారాన్నిధేరధికమేవగభీరతాయాం।
క్షాంతౌజయంతమచలామఖిలస్యధాత్రీం
దాంతౌనిదర్శనమశాంతికథాదవిష్టం॥

ధైర్యమున మేరువుకంటె తగ్గనివాఁడును, గాంభీర్యమున సముద్రముకంటె నధికుఁడును, ఓర్పునందు భూమిని జయించినవాఁడును, అంతరింద్రియ నిగ్రహమున యుదాహరణమును, శాంతిగలవాఁడును;

13. నీలారవిందసుహృదాసదృశంప్రసాదే
తుల్యంతథామహసితోయజబాంధవేన।
బ్రాహ్మ్యాంస్థితౌతుపితరంవటమూలవాసం
సంస్మారయంతమచలంతమనూదితంమే॥

చల్లదనమున చంద్రుని బోలువాఁడును, ప్రకాశమున సూర్యుని బోలువాఁడును, బ్రాహ్మీస్థితియందు వటమూలవాసియగు దక్షిణామూర్తిని తలపింపఁ జేయువాఁడును, యచలుఁడును, నాకు తరువాత నుదయించినవాఁడును;

14. యస్యాధునాపి రమణీరమణీయభావా
గీర్వాణలోకపృతనాశుభవృత్తిరూపా।
సంశోభతేశిరసినాపిమనోజగంధ
స్తత్తాదృశంగృహిణమప్యధిపంయతీనాం॥

ఎవనియొక్క శిరస్సున ఇప్పటికిని రమణీయవృత్తియనెడు దేవసేన

(రమణి) యున్నదో, ఉండినను మన్మథవాసనయు లేదో అట్టి గృహస్థుఁడైనను యతులలో గొప్పవాఁడును;

15. వందారులోకవరదంనరదంతినోపి
మంత్రేశ్వరస్యమహతో గురుతాంవహంతం।
మందారవృక్షమివసర్వజనస్యపాద
చ్ఛాయాంశ్రితస్యపరితాపమపాహరంతం॥

భక్తజనవరదుఁడును, నరదంతి నామయుతుఁడగు మంత్రేశ్వరునికి (గణపతియను మంత్రశాస్త్రవేత్తకు) గురువును, పాదములనీడ నాశ్రయించిన ఎల్లరకు పారిజాతమువలె తాపముఁ బోగొట్టువాఁడును;

16. యస్తంత్రవార్తికమనేకవిచిత్రయుక్తి
సంశోభితంనిగమజీవనమాతతాన।
భట్టస్యతస్యబుధసంహతిసంస్తుతస్య
వేషాంతరంతునిగమాంతవచోవిచారి॥

ఎవఁడు వేదములకాధారమగు యనేక విచిత్రయుక్తులచేఁ బ్రకాశించు తంత్రవార్తిక మొనర్చెనో యా పండిత సన్నుతుఁడగు భట్టపాదుని యొక్క మాఱువేషము అగువాఁడును, వేదాంతవచనముల విచారించువాఁడును;

17. వేదశీర్షచయసారసంగ్రహం
పంచరత్నమరుణాచలస్యయః।
గుప్తమల్పమపిసర్వతోముఖం
సూత్రభూతమతనోదిమంగురుం॥

ఎవఁడు వేదాంతసారముయొక్క చేరికయగునదియు, మఱుగుచేయబడి యల్పముగ నుండినను అంతట వ్యాపించునదియగు అరుణాచల పంచరత్నమును సూత్రప్రాయముగ నొనర్చెనో యాగురుఁడును;

18. దేవవాచిసుతరామశిక్షితం
కావ్యగంధరహితంచయద్యపి ।
గ్రంథకర్మణితథాపిసంస్ఫుర
ద్భాపితానుచరభావసంచయం॥

సంస్కృతమును బాగుగ నభ్యసింపనివాఁడైనను, కావ్యగంధము లేనివాఁడైనను గ్రంథకార్యమునవచనములకు వెనుక నడుచు భావముల పుష్టిగల వాఁడును;

19. లోకమాతృకుచదుగ్ధపాయిన
శ్శంకరస్తవకృతోమహాకవేః।
ద్రావిడద్విజశిశోర్నటద్గిరః
భూమికాంతరమపారమేధసం॥

లోకమాతయొక్క స్తన్యమును ద్రాగినవాఁడై శంకరస్తుతి నొనర్చిన మహాకవియు, ద్రావిడబ్రాహ్మణశిశువును, నాట్యమాడుచున్న వాక్కులుగలవాఁడగు సంబంధమూర్తి యొక్క మాఱు వేషమును, అపారబుద్ధిగల వాఁడును;

20. భూతలేత్విహతృతీయముద్భవం
క్రౌంచభూమిధరరంధ్రకారిణః ।
బ్రహ్మనిష్ఠితదశాప్రదర్శనాత్
యుక్తివాదతిమిరస్యశాంతయే॥

బ్రహ్మనిష్ఠగలవారియొక్క స్థితిని కనుబఱచి యుక్తివాదమను చీకటిని పోగొట్టుటకై జనించిన కుమారునియొక్క మూడవ యవతారమును;

21. కుంభయోనిముఖమౌనిపూజితే
ద్రావిడేవచసివిశ్రుతంకవిం ।

దృష్టవంతమజరంపరంమహః
కేవలంధిషణయాగురుంవినా॥

అగస్త్యుఁడు మున్నగు ఋషులచేత బూజింపబడిన ద్రావిడభాష యందు ప్రసిద్ధకవియు, గురువులేక కేవలముబుద్ధిచే నాశరహితమగు మాయకంటె పరంబగు తేజస్సును చూచినవాఁడును;

22. బాలకేపిజడగోపకేపివా, వానరేపిశునివాఖలేపివా।
పండితేపిపదసంశ్రితేపివా, పక్షపాతరహితంసమేక్షణం॥

బాలునియందును, జడునియందును, గొల్లవానియందును, వానరమందును, కుక్కయందును, దుర్జనునియందును, పండితునియందును, ఆశ్రితునియందును పక్షపాతము లేనివాఁడై సమమగు చూపుగలవాఁడును;

23. శక్తిమంతమపిశాంతిసంయుతం
భక్తిమంతమపిభేదవర్జితం।
వీతరాగమపిలోకవత్సలం
దేవతాంశమపినమ్రచేష్టితం॥

శక్తిగలవాడయ్యును శాంతికలవాడును, భక్తిగలవాఁడయ్యును భేదము లేనివాఁడును, అనురాగము లేనివాఁడైనను లోకమునందు వాత్సల్యము గలవాడును, దివ్యాంశముగలవాఁడైనను అణకువజెందిన నడవడి గలవాఁడును;

24. ఏషయామిపితురంతికంమహా
న్వేషణంతునవిధీయతామితి।
సంవిలిఖ్యగృహతోవినిర్గతం
శోణశైలచరణంసమాగతం॥

నేను తండ్రియగు ఈశ్వరుని సన్నిధానమున కేగెదను,నన్ను వెదుక వద్దని జాబువ్రాసి ఇంటనుండి బయలువెడలి యరుణగిరి జేరినవాడును;

25. ఈదృశంగుణగణైరభిరామం
ప్రశ్రయేణరమణంభగవంతం ।
సిద్ధలోకమహిమానమపారం
పృష్టవానమృతనాథయతీంద్రః॥

ఈలాటివాఁడును, గుణములయొక్క గుంపుచే మనోహరుఁడును యగు రమణభగవంతుని అపారంబగు సిద్ధలోకమహిమనుగుఱించి అమృతనాథయతీంద్రుఁ డడిగెను.

26. ఆహతంసభగవానగవాసీ
సిద్ధలోకమహిమాతుదురూహః ।
తేశివేనసదృశాశ్శివరూపా
శ్శక్నువంతిచవరాణ్యపిదాతుం॥

అరుణగిరియందుండు రమణభగవంతుఁ డమృతనాథయతికి సిద్ధుల మహిమ ఊహింపనలవిగానిదియు శివునితో సమానులును శివరూపులు నయి వరముల నిచ్చుటకుగూడ సమర్థులగుచున్నారనియును వచించెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీ రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే సిద్ధమహిమానుకీర్తనంనామ
అష్టాదశోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణగీతయందు
రమణశిష్యుడును వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున సిద్ధమహిమానుకీర్తనమను
పదునెనిమిదవ అధ్యాయము.

శ్రీరమణార్పణమస్తు.